ఆంధ్ర సచిత్ర వారపత్రిక



6-3-81

ఒక రూపాయి

ఇప్పుడు మీరు కన్య మీకు కావలసిన రక్షణ ఒక్క కేర్‌ఫ్రీ* మాత్రమే ఇవ్వగలదు



కేర్‌ఫ్రీ మిమ్మల్ని దృష్టిలో పెట్టుకొని తయారు చేయబడింది ఆ 5 రోజుల కాలానికీ రక్షణకోసం ఇది ఆధునికయువతికి చేదోడు

కేర్‌ఫ్రీ ఒక ప్రత్యేకంగా చెమ్మనుపీల్చు నేప్‌కిన్. ఇది అధికమైన చెమ్మను పీల్చి మీకు ఇబ్బందిలేకుండా చేస్తుంది వాస్తవంగా, కేర్‌ఫ్రీ ఎంతపీల్చగలదంటే ఒకే ఒక నేప్‌కిన్ మీ పూర్తి సమయంలోని ప్రసరణతో సగం దాకా పీల్చుకోగలదు. కాని బాగా భావనకోసం మీరుఎంత తరచుగా కావాలంటే అంత తరచుగా మార్చుకోండి.

ఒక్క కేర్‌ఫ్రీ మాత్రమే దిగువ భాగము ప్రక్కలూ చుట్టూ ఒక ప్లాస్టిక్ షీల్డ్ కలిగియున్నది. ఇది మరకల వల్ల త్రివిధ అడ్డంకిగా పనిచేస్తుంది.

కేర్‌ఫ్రీ తో మీరు హాయియైన భావన పొందగలరు. నెలలో ఇది ఏరోజో మీరు మరిచిపోతారు—చెమ్మ తగలటం ఒలికి అరవేసే ఇబ్బందిలేదు.

కేర్‌ఫ్రీ వాడకానికి తయారుగా వుంటుంది. మార్చుట చాలాసులభం. పారవేయుట చాలా తేలిక. అది ఆరోగ్యకరమైనదిగూడా.

కేర్‌ఫ్రీ ధరించండి.
ఎల్లప్పుడూ విశ్వాసంతో ఉండండి.



10 మరియు 20 నేప్‌కిన్ల ప్యాకెట్లలో లభిస్తుంది.

Johnson & Johnson

*కేర్‌ఫ్రీ జాన్సన్ & జాన్సన్ యు.ఎస్.ఎ. వారి ట్రేడ్‌మార్క్. © J&J 78

Statement about ownership and other particulars about Newspaper

ANDHRA SACHITRA VARA PATRIKA

FORM IV (See Rule 8)

1 Place of Publication · VIJAYAWADA

2 Periodicity of its Publication: WEEKLY

3 Printer's Name: S Nageswara Rao
Whether citizen of India Yes
Address: 1, Luz Avenue, Mylapore Madras 600004

4. Publisher's Name S Nageswara Rao
Whether citizen of India Yes
Address: 1 Luz Avenue, Mylapore, Madras 600004

5 Editor's Name S Radhakrishna
Whether citizen of India Yes
Address 8 2-322 Banjara Hills, Hyderabad 500 0..

6 Names and addresses of individuals who own the news paper and partners or share holders holding more than one percent of the total capital

1. Name S. Kamakshmma
Address 1 Luz Avenue, Mylapore, Madras-600004

2. Name S Radhakrishna
Address 8-2 322 Banjara Hills, Hyderabad-500034

3 Name S Nageswara Rao,
Address 1, Luz Avenue, Mylapore, Madras-600 004

4 Name S Rajeswari
Address: 8-2-322, Banjara Hills, Hyderabad-500034

5. Name S. Seshamma
Address: 1, Luz Avenue Mylapore, Madras-600004

6. Name: S Sreeramamurty, Trustee, Kasinadhuni Nageswara Rao, Sivalenka Sambhu Prasad Dharma Nidhi.
Address: 42-45 Luz Church Road, Madras-600004

7 Name Dr P S N. Murthi
Address P O Yellamanchili, Vizag District

8. Name S Ramayamma
Address 1 Luz Avenue, Mylapore, Madras-600004

9. Name: P Satyanarayana
183/184 Rashtrapathi Road, Secunderabad.

10. Name: D Subba Rao
Address 1, Luz Avenue, Mylapore, Madras-600004

I, S Nageswara Rao, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

S NAGESWARA RAO,
Signature of Publisher

1—3—1981

ఉత్తరాలు



...కాంచనమాల చిత్రాలు — బాల ... శ్రీకృష్ణతులాభారం (1935) వీరాభిమన్యు, విప్రనారాయణ, గృహలక్ష్మి (1938) వందేమాతరం (1939) ఇల్లాలు (1940) మైరావణ (1940). ఆమె 1941లో ఆంధ్రపత్రిక బ్యాలట్‌లో ఉత్తమ నటిగా వచ్చారు. బాలనాగమ్మ (1942) నర్తనశాలలో చివరి చిన్న పాత్ర (1963)— లాంటి వివరాలు తెలుపుతూ పాఠకులు కొందరు కాంచనమాల కనుమరుగైపోయిన వెంటనే ఆమె పాత చిత్రాలను తలచుకుంటూ—; కొందరు తమ ఆల్బమ్ నుంచి ఫోటోలు పంపిస్తూ ఉత్తరాలు రాశారు. తెనాలి నుంచి ఒక పాఠకుడు పంపిన ఫోటోను ఇక్కడ వేస్తున్నాం. సం॥

ముఖచిత్రం

13 2 81 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం 'లక్ష్మి' చాలాబాగవుంది కాని ఈ పత్రికలో '45 నుంచి 50 వరకు ఎడ్వర్టయిజ్‌మెంట్స్‌కి స్థానం ఇవ్వటం వలన కొంచెం ఇబ్బంది కలిగింది మనవి ప్రాధాన్యం కథ, కవితలు బాగున్నాయి

జియా లక్ష్మణ (విశాఖపట్నం)

(58 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938 -1972]

శుక్రవారం : 6-3-'81
రవుద్రినామ సం. మాఘ బ అమావాశ్య
సంపుటము 74 సంచిక 25

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ


*


దేశంలో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003.


విషయానుక్రమణిక

అట్టమీది బొమ్మ :
'అగ్నిపూలు'లో జయప్రద

లోకంపోకడ * డెమెన్








చిరంజీవి

సింధు



రేషన్ కార్డు మీద మావారి పేరు కూడ రాయించాలని నేను రేషనింగ్ ఆఫీస్ కెళ్ళటమది ఐదోసారి.

ఆయనకి నగరం కొత్త. ఆయనకు సెలవు కూడా ఎక్కువ లేదు. మన ఆఫీసుల సంగతి మనకి తెలిసిందే గనుక ఆ పని భారమేదో నేనే తీసుకున్నాను. లేకపోతే ఆరు రూపాయలు పెట్టి కొనాలి కదా!

వెళ్ళినప్పుడల్లా ఏదో అడ్డంకి వస్తూనే ఉంది. గుమాస్తా లేడని ఒకసారి, నా పని కంటె అర్జంటు పనులున్నాయని ఒకసారి యిలా యేదో చెబుతూ వచ్చారు.

ఆఫీసులో అడుగుపెట్టి గుమాస్తా దగ్గర కెళ్ళి విష్ చేశాను. 'నా పనెంతవరకూ వచ్చిందండీ ?'

క్రొత్తగా చూస్తున్నట్టు 'నావైపోసారి పరికించి చిరునవ్వు ముఖంమీద పులుముకుని "అరరె, వింత నెతికినా మీ అప్లికేషన్ కనిపించలేదు. మరోటి రాసివ్వండి'' అన్నాడు.

నాకు ఒళ్ళు మండింది. కాని అవసరం నాది కనక నిగ్రహించుకుని ''ఎప్పుడిస్తారు?''

'చూడండి మేడమ్ ... అర్జంటు పని చాలా వుందివ్వాళ. మీరు రేపోసారి వచ్చారంటే పని పూర్తిచేస్తాను.'

రేపు మీద నాకు నమ్మకం కలగలేదు. లీవ్ సమస్య వుండనేవుంది. అప్లికేషన్ రాసి ఆఫీసర్ని కలవాలని నిశ్చయించుకున్నాను. రాసిన అప్లికేషన్ అతని చేతకివ్వకపోయేటప్పటికి నా ఉద్దేశం గ్రహించాడేమో...

''ఆఫీసరు చాలా బిజీగా ఉన్నారు మేడం. అసలే కోపిష్టి'' అన్నాడు.

ఆఫీసరున్న గదివైపు నడిచి బైట బెంచి మీద కూర్చున్నాను. కొంచెంసేపటికి లోపలి కెళ్ళాను. నమస్కరించి నిలబడ్డాను.

కూర్చోమని చెప్పి ''మీరొచ్చిన పని ?'' సౌమ్యంగా అడిగాడు.

ఎలామాట్లాడితే పనవుతుందో మనసులో ంతకుముందే ఆలోచించుకున్నాను వచ్చిన పని చెప్పి, చివరగా ''సార్! మాటి మాటికి రావాలంటే మాకు లీవ్ దొరకదు'' అన్నాను.

అప్లికేషన్ చేతిలోకి తీసుకుంటూ 'మీరు ఎంప్లాయినా ?' అడిగాడు.

'అవును సార్'

'ఎక్కడ వర్క్ చేస్తున్నారు.'

''సెక్రటేరియట్‌లో''

''అలాగా...ఏ సెక్షనులో''

చెప్పాను.

''మావాడొకడు అక్కడే వర్క్ చేస్తున్నాను—పేరుమధుసూదన్ .మీకు తెలుసా...''

ఆఫీసులో చాలామంది మధుసూదన్‌లు ఉన్నారు. వివరణకోసం అడిగాను 'ఏ సెక్షన్ సార్?'

''ఫైనాన్సు సెక్షననుకుంటాను'' అన్నారాయన.

''ఆయన తెలియకపోవటమేమిటండి! చాలా మంచివారు'' అన్నాను ప్రశంసాపూర్వకంగా.

ఇందాకటి గుమస్తానే పిలిపించి పని పూర్తిచేసుకురమ్మని చెప్పారు.

విజయగర్వంతో నేనతనివైపు చూస్తుంటే, కొరకొర చూశాడతను నావైపు.

పెన్ను స్టాండులో పెడుతూ ''వాడికీ నాకూ ప్రాణస్నేహం'' అన్నారు.

''అలాగా సార్'' అన్నాను ఏమనాలో తోచక.

ప్యూను వచ్చి యేదో చీటి అందిచ్చాడు. నేనింకా అక్కడెక్కువసేపు కూర్చోవటం బాగుండదని గ్రహించి లేచి నిలబడ్డాను. నమస్కరించి యివతలికొచ్చాను.

మరోగంటలో కార్డు తీసుకుని బయట పడ్డాను. ఆఫీసర్ గారికి, మధుసూదన్‌కి మరోసారి ధన్యవాదాలర్పించాను మనసులోనే.

* * *

మరునాడు ఆఫీసులో మధుసూదన్‌ని కలుసుకుని థాంక్స్ చెప్పాను, ''మీ వల్ల నా పని చాలా తొందరగా అయిపోయిందం''టూ.

"నావల్ల అవటమేమిటి ?" అన్నాడాయన విస్మయంగా.

"పోనీ... మీ పేరు వల్లనుకోండి" అని జరిగింది చెప్పాను

"నువ్వేం మాట్లాడుతున్నావో నాకేం అర్థం గావటంలేదమ్మాయ్." అన్నాడాయన అయోమయంగా

"రేషనింగ్ ఆఫీసర్ రామారావుగారు మీ స్నేహితుడు కాదూ !"

"రేషనింగ్ ఆఫీస్‌లో నాకెవరూ క్లర్కు కూడా తెలియదే?"అన్నాడాయన వెళ్ళబోతూ.

ఎంతాలోచించినా ఆ స్నేహితుడెవరో గుర్తురాలేదాయనకి. ఈసారి తెల్లబోవటం నావంతయింది. నేనీయన అనుకునే గదా తెలుసని చెప్పింది తెలియదని చెప్తుంటే నా పని అంత తొందరగా అయ్యుండేదికాదేమో... ఒకవేళ ఆయన స్నేహితుడు మధుసూదన్ వేరే సెక్షన్‌కి మారాడేమో? అదాయనకి తెలియదేమో.. పరి పరి విధాల ఆలోచనలు పోతున్నాయి.

మాతోపాటు సుబ్బారావు చేరాడు. అతని కేమీ అర్థంకాలేదు. చివరికొక నిర్ణయాని కొచ్చేసి "పోనీలే ఆయన స్నేహితుడెవరయితే మనకెందుకు ... మీ పని పూర్తయింది. అందుకు సంతోషం" అన్నాడు సుబ్బారావు.

అంతా వింటున్న వనజ మా దగ్గర కొచ్చింది మెల్లగా. వనజ వారం రోజుల క్రితమే చేరింది. ఎక్కువ పరిచయం లేదు. "మీ సంశయం నేను తీరుస్తాను" అంది వనజ. సంభ్రమంగా ఆ వైపు చూశాము. రామారావుగారు మా నాన్నగారు. మధుసూధన్ మామయ్య ఆయన ప్రాణస్నేహితుడు. రోజూ ఏదో టైంలో కలుసుకుంటూండే వారు. ఆ రోజు సాయంత్రం మా ఇంటికి వచ్చి తిరిగి వెళుతున్న మామయ్య మా యింటికి కొద్ది దూరంలోనే యాక్సిడెంటయి చనిపోయాడక్కడికక్కడే. వార్త విని షాక్ తిన్నాడు నాన్న. కొంత కాలం వరకూ షాక్ నించి తేరుకోలేదు. మామయ్య చనిపోయారంటే ఎవ్వరికీ నమ్మకం కలగలేదు. మా నాన్నగారి దృష్టిలో ఆయనింకా సజీవుడే. ఆయన యిక్కడే పని చేసేవారు."

వింటున్న మా కళ్ళు వెంట నీళ్ళు తిరిగాయి.

ధర్మపథం

అవతార పురుషులు అసమర్థులా ?

భగవంతుడు సర్వ వ్యాపకుడు. ఆయన అవతారాలు ఎన్నో ఉన్నవి. వాటిలో దశావతారాలు ఆబాలగోపాలమూ ఎరిగినవి. వీటిలో రామావతారానికీ, కృష్ణావతారానికీ వ్యాప్తి చాలా ఎక్కువ.

రాముడూ, కృష్ణుడూ మానవాతీతాలైన కార్యాలన్నీ సాధించారు. అయినా వారిలో కొంత దౌర్బల్యం కానవస్తున్నదని కొందరు భ్రాంతి పడవచ్చును. సీతాదేవిని రావణుడు ఎత్తుకొని పోగా—ఆమె పర్ణశాలలో కానరాక, ఎంత వెతికినా జాడ లేనందున సామాన్య మానవునివలె వలవల ఏడ్చాడు తనకు గొప్ప శక్తి సామర్థ్యాలున్నా, తానొక్కడే పోయి రావణుని సంహరింప గలిగినా— సుగ్రీవుని సహాయాన్ని కోరాడు. యుద్ధానికి వానర సైన్యం కావలసివచ్చింది. ఈ విధంగానే కృష్ణుడు శత్రువులకు భయపడి సముద్రంలో శత్రుదుర్భేద్యంగా ద్వారకను నిర్మించుకోవలసి వచ్చింది. కాలయవనుడు గొప్ప సేనతో మధుర మీదికి దండెత్తి రాగా, కృష్ణుడు అతనికి దొరకకుండా పారిపోవలసి వచ్చింది. ఇలాటి సంఘటనలవల్ల ఆ అవతార పురుషుల బలహీనత వ్యక్తమవుతున్నది కదా! అనే సందేహం కలగడం సహజమే !

గొప్ప శక్తి సామర్థ్యాలున్నా వారి విధంగా ఎందుకు ప్రవర్తించాలి ?

శ్రీరాముడు, శ్రీకృష్ణుడును అమానుష శక్తి సంపన్నులైన అవతార పురుషులైనా, మానవులుగా జన్మించుట వల్ల మానవ ధర్మాలను అనుసరించవలసి ఉంటుంది. మానవులవలెనే పుట్టారుగాని, ఎక్కువ అవయవాలు కలిగియుండలేదు. అందువల్లనే మనుష్యులవలె ప్రవర్తించవలసి వచ్చినది.


తథాపియో మనుష్యాణాం
ధర్మస్తమనువర్తతే,
కుర్వన్ బలవతా సంధిం
హీనైర్యుద్ధం కరోత్యసౌ.


"సామచోపప్రదానంచ, తథాభేదంప్రదర్శయన్,
కరోతి దండపాతంచ క్వచిదేవ పలాయనమ్,
మనుష్యదేహినాం చేష్టా మిత్యేవ మనువర్తతే
లీలా జగత్పతే స్తస్య ఛందతః పరివర్తతే."

అని విష్ణు పురాణంలో ఉన్నది.

మనుష్య ధర్మాలను అనుసరించుటవల్ల బలవంతులతో సంధి, బలహీనులపై దాడి, సామ, దాన, భేద, దండోపాయాలవల్ల కార్య సాధన, అవసరమైతే పారిపోవడం ఇవన్నీ మానవుని ధర్మాలు మనుష్య దేహాన్ని ధరించడంవల్ల ఇలాటి వాటిని అనుసరించడం జరుగుతుంది. ఇవన్నీ తాను కోరిన విధంగా ప్రదర్శించే భగవంతుని లీలలు వీటిని బట్టి అవతార పురుషులకు తగిన సామర్థ్యం లేదని సందేహించడం పొరపాటని పైదానివల్ల తెలుస్తున్నది.

— బులుసు వేంకటరమణయ్య





గెలుపే అందం!

ఆస్ట్రేలియా మీద మూడు 'టెస్ట్' లాడిన భారత జట్టు నాయకుడు సునీల్ గవాస్కర్ చివరిసారిగా అదృష్టం లేని వాడు కాదు...మూడో 'టెస్ట్'లో గ్రెగ్ ఛాపెల్‌కి 'అతిశయం' ఎక్కువైతే మన నాయకుడికి పంతం ఎక్కువైంది. 83 పరుగులకే ఫిబ్రవరి 12న ఆస్ట్రేలియన్ వీరులంతా అవుట్ అయిపోవడంతో అత్యద్భుతమైన విజయలక్ష్మి మన టీముని వరించింది. సిరీస్ డ్రా అయింది. ఈసారి గవాస్కర్‌తో ఆట మొదలవనూలేదు—విశ్వనాథ్‌తో అది అంతం కానూలేదు. టీమంతా ముఖ్యంగా కిర్మని, కపిల్‌దేవ్, సందీప్; ఘావ్రీలు చాలా నిలకడగా ఆడారన్నారంతా...మనవాళ్ళు సిరీస్ 'డ్రా' చేసేరు. 'కపిల్'ది స్పెషల్ క్రికెట్ అని అందరు జేజేలు చెప్పారు

"వెనక్కి..."

రైల్లో
ఇప్పుడు కూడా
కిటికీదగ్గరే కూర్చోవాలనిపిస్తుంది
ఆ చెట్లూ చేమలూ చూస్తుంటే
ఎన్నేళ్ళు
వెనక్కి వెళ్ళిపోతానో...!

— ఎస్. మునిసుందరం

మార్చి సంచిక మరింత ఆకర్షణీయంగా మార్కెట్‌లోకి వస్తున్నది.

సీరియల్

రాగలహరి

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

25

(గత సంచిక తరువాయి)

చంద్రిక పెళ్ళి యథావిధిగా జరిగిపోయింది.

గీతిక గదిలోంచి బయటికి రాలేదు అనేకంటే రత్నమే రానీయలేదంటే బావుంటుందేమో!?

అన్నంగూడా ఆ రూములోకే పంపిస్తే– తన కొద్దని తిప్పి పంపేసి పస్తు పడుకుంది గీతిక

పెళ్ళి పీటలమీదగూడా గీతికని మర్చిపోలేదు సంజయ్

గీతిక కోసం కళ్ళతోటే వెతికాడు– పెళ్ళి పందిరంతా. ఎక్కడా కనబడక పోయేసరికి, పక్కనున్న చంద్రికని ఒకటి – రెండుసార్లు అడిగాడు గూడా మెల్లిగా.

"మీ అక్కయ్యెక్కడ? కనబడదేం?" అని.

"లోపలెక్కడో పనిమీద వుండుంటుంది" సమాధాన మిచ్చింది చంద్రిక తల వంచుకునే.

చుట్టూవున్న ఆడవాళ్ళు పక్కున నవ్వారు –వీరిద్దర్నీ చూసి.

వాళ్ళు మాట్లాడుకున్నదేమిటో వినబడక పోయినా—

"అబ్బో– అప్పుడే కబుర్లు కూడానా–" అంటూ ఎగతాళి చేశారు.

సంజయ్ అదేమీ పట్టించుకోలేదు.

చంద్రిక సిగ్గుపడింది.

సంజయ్ రత్తమ్మని గూడా అడిగాడు గీతిక కోసం—

"నీరసంగా వుందని పడుకుంది. ఏం బాబూ ఏమన్నా కావాలా?" ప్రేమగా అడిగింది.

"కాదండీ ... మా అక్కయ్య ఎట్లాగూ లేదుగదా– అందుకని అక్క బదులు – దానికి నేను వెయ్యినూట పదహార్లు ఇద్దామను కున్నాను. మా అక్క వుంటే అక్కకి ఇచ్చేవాణ్ణి గదా" అన్నాడు సంజయ్.

"ఎంత మంచి మనసయ్యా నీది! ఇదిగో మీ బావగారి చేతిలో వుంచు. ఆయనే ఇస్తారులే గీతికకి. అదిప్పుడు లే రాలేదేమో, నిద్రపోతోంది" అంది రత్తమ్మ

ఆవిడ మొహం చిన్నబోయింది.

కూతురి సొమ్ము (అప్పుడే కూతురి సొమ్మయి పోయింది) పరాయి దానికి ఇచ్చేస్తున్నాడనో, లేకపోతే, అక్క లేక పోయినా అక్క స్థానాన తానుంది కదా – తనకివ్వకూడదా అనో ఏదో బాధ కలిగింది ఆవిడకి.

"ఆఁ ఈ డబ్బు దాని కివ్వడంఎందుకు? అది వాడితే ఒకటే, దాని తండ్రి వాడితే ఒకటేనా."

ఇట్లా వున్న ఆవిడ ఆలోచనల్ని ఆవిడ భర్త సమర్థించలేదు

పైగా ఆ డబ్బు గీతిక పేరున బాంక్‌లో వేసేశాడు ఆ మర్నాడే!

ఈ వార్త విని చాలా పేపు గింజుకుందావిడ.

పెళ్ళయి పోయింది.

మూడునిద్రలకు వెళ్ళిపోయారు, పెళ్ళి వారు పిల్లని తీసుకుని.

అప్పుడు గీతికవున్న గది తలుపు తెరిచింది రత్తమ్మ. 'ఇంకేం చేస్తావు' అన్నట్టు గర్వంగా, అహంకారంగా నవ్వింది ఆవిడ

గీతిక మనసు భగభగ మండింది రోషంతో

అప్పుడే అనిపించింది గీతికకి–

'ఇంక వీలైనంత తొందరగా ఇక్కడ్నించి వెళ్ళిపోవాలి' అని!

ఈలోగా ఏదోవిధంగా తన కాళ్ళమీద తాను నిలబడే వుపాయం ఆలోచించాలి.

ఎన్నాళ్ళీ పరాధీనపు బ్రతుకు?

ఈవిడ పెడుతున్న బాధలు తను భరించ లేదింక. తండ్రి ఈవిడ మాటలకు ఎదురు చెప్పలేడు. ఏదో ఉపాయం వెదుక్కునేదాకా ఈవిడకు లొంగి వుండక తప్పదు.

ఈవిడతో మంచిగానే వుండాలి తను. తనకోదారి ఏర్పడేదాకా అట్లా వుండక తప్పదు.

రత్తమ్మకి ఇప్పుడు గీతిక అవసరం ఎంతో వుంది.


పెళ్ళి పనులు అన్నీ ఆ రెండు రోజులూ గీతిక సహాయం లేకపోవడంతో తనే చేసుకోవ డంతో ఆవిడ నడుం విరిగింది జలుబు, దగ్గు పట్టుకున్నాయి

అరిచి- అరిచి గొంతు పోయింది.

ఒళ్ళు హూనమయింది.


పెళ్ళయ్యాక పంపాల్సినవి, వెయ్యాల్సినవి

జరిగినకథ–12 : ఆదర్శ దాంపత్య జీవితం సాగిస్తున్న చరణ్, పల్లవిలకు పుట్టిన పాపకు 'శృతి' అని పేరు పెట్టుకొంటారు. పల్లవి మళ్ళీ గర్భవతి అవుతుంది. పాపను కన్న పల్లవి ప్రాణం పోవడంతో చరణ్ పిచ్చివాడవుతాడు. పల్లవి మరణానికి శృతే కారణంగా భావించిన చరణ్, ఆపాప ప్రసక్తి వస్తేనే మండిపడుతుంటాడు. శృతి తన పనులు తాను చేసుకోవటమే గాక పాప పనులన్నీ తనే చేస్తుంటుంది. తమ ఎదురింట్లోకి క్రొత్తగా వచ్చిన గీతికతో పరిచయం పెంచుకొంటుంది శృతి. గీతికను ఆమె సవతితల్లి చాలా హీనంగా చూస్తుంటుంది. గీతిక మేనమామ సంజయ్‌తో ఆమె సంసార జీవితానికి పనికిరాదని లేనిపోని అభాండాలు చెప్పి తనకూతురు చంద్రిక సంజయ్‌ల వివాహానికి ముహూర్తం పెట్టేస్తుంది రత్తమ్మ ఏదో ఓ సంబంధం చూపి గీతికకి ముడిపెట్టాలని చూస్తున్న రత్తమ్మ ఓనాడు వేదాంతంగారితో గీతికని చరణ్ కిద్దామని చెప్పగా, మండి పడతాడాయన తన మామయ్యను తనకు కాకుండా చేసింది రత్తమ్మేనని తెలుసుకున్న గీతిక ఆమెను నిలదీసి అడుగగా, గీతికను కొట్టి, గదిలో బంధించుతుంది. బిడ్డ కృష్ణమూర్తి ప్రసంగాల ప్రభావంతో చరణ్ పూర్తిగా మారిపోతాడు.



ఆరోగ్యం, మజా; జోరూ తోడు జోడుగా!

బోర్న్‌విటా తీసుకోండి...మనస్సులో వుల్లాసం మరియు ముఖములో సంతోషపు వెలుగులు నింపుకోండి. మీ కుటుంబానికి రుచికరమైన బోర్న్‌విటా యివ్వండి. బోర్న్‌విటాలో కోకో, మాల్ట్, పాలు, పంచదార లాంటి పదార్థాలు సమృద్ధిగా వున్నాయి. దీన్ని తయారు చేసింది 100 సంవత్సరాలకు పైగా ఆరోగ్య పానీయాలు తయారు చేయడంలో ప్రత్యేకత గణించిన క్యాడ్‌బరీ వారు.



క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా

దీన్లోని మంచి లక్షణాలన్నీ మీకోసం

తక్కువ ధరగల రీఫిల్ ప్యాక్‌లలోకూడా దొరుకుతుంది.

OBM/5532 TL

విన్పి వుంటాయి. మిత్రులంతా చిక్కుడి వాళ్ళక్కడ తన్నుకున్నారు.

ఎవరు చేస్తారు ?

చివరు చూస్తారు అన్ని ?

ఇంక తనేమో అడుగు కూడా కదిపే స్థితిలో లేదు.

గీతికే శరణ్యం అన్నిటికీను. అందుకే లేని ఆప్యాయతను ఒలకబోస్తూ, మాట్లాడటం ప్రారంభించిందావిడ, మళ్ళీ గీతికతో.

ఆవిడ ధోరణికి గీతికకి అసహ్యమేసింది. అయినా తనలోని భావాలేవీ పైకి వ్యక్తం చెయ్యకుండా మౌనంగా తనపని తాను చేసుకుపోసాగింది.

అక్కడ మూడు నిద్రలు ముగించుకుని, ఇక్కడ మూడు నిద్రలకి వచ్చారు సంజయ్, చంద్రికలు.

రత్తమ్మ ఇప్పుడు గీతికని లోపలపెట్టి తాళం వెయ్యలేకపోయినా, కాస్త భయం మాత్రం కలిగింది. ఇప్పుడు సంజయ్‌తో ఏం మాట్లాడుతుందో అని !

కానీ "ఆఁ ఇప్పుడేం మాట్లాడి ప్రయోజనం ఏముంది ? పెళ్ళేమో అయ్యిపోయిందాయె" అని తనకు తాను సమాధాన పరుచుకుంది ఆవిడ.

గీతికకి కూడా చిన్నో అవకాశాలొచ్చాయి— సంజయ్‌తో మాట్లాడడానికి. కానీ, ఏమీ మాట్లాడలేదు. ఒక రకమైన నిర్వేదంతో వుండిపోయింది.

'తను చెప్పదే నిజమని నమ్మకపోతే— మామయ్య ఒక్కసారి—తనవొక్కమాట అడిగి వుండకూడదూ ? అబద్ధమేదో నిజమేదో— బయటపడేది కదా ?'' అనుకుంది పదేపదే !

"అయినా తను ఇప్పుడు నిజంచెప్పి లాభం ఏముందీ ? పెళ్ళయిపోయింది." అనుకుని వూరుకుంది.

* * *

చంద్రికా, సంజయ్‌లు మూడు నిద్రలు ముగించుకుని, పదహారు రోజుల పండుగదాకా వుండి, ఆ తరువాత హనీమూన్‌కి వెళ్ళిపోయారు.

రత్తమ్మ వాళ్ళు వెళ్ళిపోయేదాకా హడిలిపోతూనే వుంది. గీతిక మాత్రం తప్పించుకునే తిరిగింది—వాళ్ళు వెళ్ళేదాకా—

ఆమె మనస్థితి వర్ణనాతీతం !

* * *

ఆ తరువాత గీతిక రాజమ్మ ద్వారా—

రా గ ల హ రి

కుట్టు, టైలరింగ్ నేర్పించే స్కూలు ఆ దగ్గర్లోనే వున్నదనీ, దానిగురించి విన్నది.

కుట్టు, అల్లికలూ లాంటివి నేర్చుకోవడానికి నిర్ణయించుకున్న గీతిక—తండ్రికి చెప్పి ఒప్పించింది— దాంట్లో చేరడానికి.

రత్తమ్మని అడిగింది.

రత్తమ్మ మొగటు ఏదో సణిగింది — వప్పుకోలేదు ఒక పట్టాన.

ఆ తరువాత భర్తకూడా చెబితే, కుట్లూ కత్తిరింపుల వలన ఇంటికి లాభమే కదా అని ఒప్పుకుంది చివరికి.

టైలరింగ్ స్కూలు టైముకూడా వింతో వీలుగా వుంది. మధ్యాహ్నంపూట ఒక రెండు గంటలు వుండేది అప్పటికి పనంతా అయిపోయి, భోజనాలు కూడా అయిపోయేవి.

రత్తమ్మకి హాయిగా వుంది.

గీతిక దాంట్లో చేరినా ఆమె చేసే పనులేమీ దెబ్బతినలేదు

గీతికకి కుట్టు క్లాసుకి వెళ్ళడం ప్రారంభించాక, కాస్త రిలీఫ్‌గా వుంది మనసుకి. కొందరితో స్నేహం కూడా కలిసింది, అక్కడికి వచ్చేవాళ్ళతో.

అన్నీ త్వరత్వరగా నేర్చుకుంటూ, నీటుగా కుడుతున్న గీతికంటే టీచరుకి కూడా ఇష్టం కలిగింది. ఆవిడంతట ఆవిడే మిషనే ఎంబ్రాయిడరీ కూడా మొదలుపెట్టి నేర్పడం ప్రారంభించింది.

"మప్పుపూరికే నేర్చుకోవటం కాదమ్మా! ట్రైనింగ్ కెళ్ళి పరీక్షకూడా రాసి పాసవాలి. అది నా కోరిక" అని వొక్క చెప్పింది.



గీతిక ఉద్దేశమూ అదే అందుకే శ్రద్ధగా వేర్చుకోసాగింది అన్నీగూడా!

*　　*　　*

గీతిక కుట్లూ కుట్లూ, కటింగ్ లూ శ్రద్ధగా పరికించ సాగింది శృతి

ఒకరోజు గీతిక జాకెట్ కుట్టేసి మెడా, చేతులూ హెమ్మింగ్ చేస్తోంది.

శృతి వచ్చింది. నీలం సల్వార్ కమీజు వేసుకుంది. వాళ్ళ నాన్న కొన్నది, వేసుకుని గీతికకి చూపించడానికి వచ్చింది

"చాలా ముద్దుగా వుంది ఆ డ్రస్సులో శృతి.

"ఆంటీ నా డ్రస్సు బావుందా?" అడిగింది

'చాలా బావుందమ్మా — ముద్దుగా వున్నావు." ముద్దు పెట్టుకుంది.

పక్కనే కూచున్న రాధిక దారం అంతా చిక్కు పడేస్తూ ఆడుకుంటోంది.

కాసేపు తనూ రాధికతో ఆడింది శృతి. చిక్కుపడిన దారాన్నంతా సరిచేసి వుండకి చుట్టింది.

తను పాడుచేసిన దారాన్ని సరిగా చుట్టడానికి తన చేతిలోంచి శృతి లాక్కున్నదని ఏడుపు ప్రారంభించింది రాధిక. ఏడుస్తున్న రాధికని ఒళ్లో వేసుకుని జోకొట్టడం ప్రారంభించింది గీతిక.

కుడుతున్న జాకెట్‌ని పక్కన పెట్టేసింది. అట్లా జోకొడుతూవుండగానే నిద్రపోయింది రాధిక. నిద్రపోతున్న రాధికని చూస్తూ అంతవరకూ మౌనంగా వున్న శృతి, వున్నట్టుండి "ఆంటీ! చంద్రీ అక్క ఎన్నాళ్లకొస్తుంది?" అడిగింది.

"చంద్రక్క ఇంక రాదు అక్కడే వుంటుంది. వచ్చినా మళ్ళీ వెళ్లిపోతూనే వుంటుంది"

నవ్వింది గీతిక.

"అక్కడే ఎందుకుండడం?"

"పెళ్ళయిందిగా, ఇంక అక్కడేవుండాలి."

"పెళ్ళయితే అక్కడే వుండాలా? అన్నం తినడం, పడుకోవడం అన్నీ అక్కడేనా?"

"అవును."

"ఎందుకట్లా చెయ్యాలి? ఇంకులే మీ ఇంటికి రాకూడదూ? అక్కే ఎందుకెళ్ళాలి?"

ఫక్కున నవ్వింది శృతి మాటలకి గీతిక.

"ఎందుకా 'ఆడపిల్ల కాబట్టి' 'ఆడ'పిల్ల అంటే 'అక్కడి' పిల్ల అని అర్థం—'అక్కడి' అంటే 'అత్తవారి' అని అర్థం. తెలిసిందా?" వివరించింది.

అదంతా పూర్తిగా అర్థంగాక పోయినా అమాయకంగా విన్నది శృతి.

"అయితే ఆంటీ, పెళ్ళయితే మీరూవెళ్ళిపోతారా—అట్లాగే?" అడిగింది మళ్ళీ.

ఒకక్షణం ఆ అమాయకమైన కళ్లలోకి చూస్తూ "నేనసలు పెళ్లి చేసుకోను. ఎక్కడికి వెళ్ళను. సరేనా?" అంటూ బుగ్గలు నిమిరింది.

ఆ మాట విన్లేదు శృతి.

ఏదో ఆలోచిస్తోంది.

గీతిక ఆంటీ— తమింటికి ఎప్పుడైనా వస్తుంది. వచ్చినా ఎక్కువసేపు కూచోదు. ఏ పని మీద వచ్చిందో అది కాగానే వెళ్ళిపోతుంది. ఏదన్నా పెట్టినా తీసుకోదు.

ఎప్పుడూ గీతిక ఆంటీని తమింట్లో వుంచుకోవాలంటే? ఇంట్లోనే వుంటే గనక తనకు పాటలు పాడి నిద్ర పుచ్చుతుంది. అన్నం కలిపి నోట్లో పెడుతుంది. ఆటలు తనుతో సమానంగా ఆడుతుంది. ఎంత బావుంటుంది అప్పుడు?

చాలా బావుంటుంది.

అవును!

కానీ ఎట్లా తమింట్లో గీతిక ఆంటీని వుంచుకోవడం? ఆలోచిస్తున్న శృతి చప్పున అనేసింది.

"ఆంటీ"

"ఏంటమ్మా"

"మరే—ఆంటీ మీరు మా నాన్నని పెళ్లి చేసేసుకోండి. మా ఇంటికి వచ్చెయ్యండి. అక్కడే వుండండి. చెల్లినీ, నన్ను..."

చెంపన ఛెళ్ళున చెంపకాయ కొట్టినట్లయింది గీతికకి.

కోపంతో వళ్ళు మర్చిపోయింది.

"శృతీ..." గద్దించింది.

ఆ గద్దింపుకి అదిరిపడింది శృతి, కళ్లల్లో నీళ్ళు తిరిగాయి.

నిద్రపోతున్న రాధిక లేచింది, ఆ గద్దింపుకి. మరేం మాట్లాడలేని గీతిక లేచి పాపని ఎత్తుకుని లోపలికి వెళ్ళిపోయింది. వచ్చే ఏడుపు దిగమింగుతూ ఇంటిదారి పట్టింది శృతి.

26

చరణ్ పిల్లల నొదిలి క్షణం వుండడం లేదు. ఇప్పుడు పిల్లలిద్దర్నీ తన దగ్గిరే పడుకోబెట్టుకుంటున్నాడు

కృతి అంటే ప్రాణం. అందులో, శృతి తన పోలికయితే, కృతి అచ్చం తల్లి పోలికే!

మీకొచ్చేబోయే భార్య ఎలా వుండాలి?

ఇటీవల పశ్చిమజర్మనీలో ఆరు, పధ్నాలుగు సంవత్సరాల మధ్య వయస్సు గల 1450 బాలలను ప్రశ్నించి తెలుసుకున్న సమాధానాలు స్త్రీ జనోద్ధరణ కోసం కంకణం కట్టుకున్న వారికి ఆందోళన కలిగించక మానవు. వీరిలో చాలామంది వంటింటి యిల్లాళ్ళే కోరుకుంటున్నారు.

తొమ్మిదేళ్ళ వయస్సు కలిగిన వాల్టర్స్‌కి కాబోయే భార్య తెలివి గలదిగా వుండాలిట. ఇంట్లో పిల్లలకు హోమ్ వర్కులో సహాయం చేస్తూ, ఇన్‌కమ్ టాక్సు డిక్లరేషన్లు పూర్తిచేస్తూ, వుత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ వుండాలిట. కాస్త ఆలోచించి వంట కూడా చెయ్యాలని, అయినా దీనిని గురించి ప్రత్యేకంగా చెప్పవల్సిన పని లేదని అన్నాడు. థామస్ అనే మరో పిల్లవాడు భార్య పొడుగ్గా వుండాలని కోరుకుంటున్నాడు. భార్య పొడుగ్గా వుంటే కిటికీలు, పెంట్ లేటర్లు శుభ్రపరచుకోడం సులభంగా వుంటుందట. విల్‌ఫ్రెడ్ అనే పన్నెండు సంవత్సరాల బాలునికి రాబోయే భార్య పిల్లలంటే ప్రేమతోనూ, సెక్సీగానూ, నిజాయితీగానూ, పొదుపరిగానూ, ఎప్పుడూ చిర్నవ్వుతోనూ వుండాలని కోరుకుంటున్నాడు. జేన్స్ అనే 14 సంవత్సరాల పిల్లవాడు తన భార్య సంపన్నురాలు అయి వుండాలని, కార్ల్ అనే పిల్లవాడి భార్య తన కంటే పెద్దదిగా వుండాలనీ కోరుకుంటున్నారు. అలా అయితే వంట బాగా వచ్చి వుంటుందట.

అందరి అభిప్రాయాలు యించు మించూ యిదే ధోరణిలో వున్నాయి. అయితే వీరిలో ఎవరూ వుద్యోగం చేసే భార్యను కోరుకుంటున్నట్లు కన్పించటంలేదు.

రా గ ల హ రి

కృతిని చూస్తున్నప్పుడల్లా, పల్లవి ముఖమే కనబడుతోంది

చిరునవ్వుతో వెలిగే ముఖంతో పల్లవి – "నే నెక్కడికీ వెళ్ళలేదు నీ దగ్గిరే వున్నాను నువ్వు ప్రేమగల మనసుతో చూస్తే – నీకు తెలుస్తుంది" అన్నట్టే అనిపించేది చరణ్ కి

అట్లా అనిపించినప్పుడల్లా కృతిని గుండెలకు హత్తుకుంటాడు ప్రేమతో ఆర్తిగా!

అన్నం తినేటప్పుడు దగ్గిరే వుంటున్నాడు నిద్రపోయేటప్పుడు తన పక్కనే పడుకోబెట్టుకుని కథలూ– కబుర్లూ చెప్పి నిద్రపుచ్చుతున్నాడు

అప్పుడు శృతి తండ్రికి తనెన్నో కబుర్లు చెప్తూ వుంటుంది తల్లి పోయిన కొత్తలో చరణ్ ఎట్లా ప్రవర్తించేవాడో చెప్పేది కథలు కథలుగా

అవన్నీ విని చరణ్ సిగ్గుపడేవాడు కానీ పైకి ఏమీ కనపరిచేవాడు కాదు వారించకుండా అన్నీ వింటూ వుండేవాడు కృతిని ఒకసారి ఎట్లా గొంతుపిసికేబోయాడో, తనని ఒకసారి ఎట్లా కొట్టి గది లోపలికి గెంటాడో, ఎన్నిసార్లు తల్లి ఫొటోతో మాట్లాడాడో, ఎన్నిసార్లు తనకి డబ్బులు లెక్కపెట కుండా ఇచ్చాడో, తను ఎట్లా భయపడింది, బెంగ పడింది, ఏడ్చింది, రాము సహాయం, కొత్త వంటమనిషి పనులూ, రాజమ్మ మంచితనం అన్నీ చెప్తూ వుండేది రోజుకి కొన్ని కొన్నిగా చెప్పేది స్కూల్లో హెడ్ మిస్ట్రెస్ మంచితనం, ఆవిడ తన కెట్లా ధైర్యం చెప్పేదీ తన సంగతులన్నీ ఆవిడ దగ్గిర ఎట్లా తీర్చుకునేదీ, గీతికతో పరిచయం, గీతిక మంచితనం, ఆమె తనతో ఎట్లా ఆడుతుందో, తనకెన్ని పాటలు నేర్పిందో– అన్నీ ఒక్కొక్కటిగా చెప్తూ వుంటుంది శృతి అన్నీ జాగ్రత్తగా వినేవాడు చరణ్


అన్నీ జాగ్రత్తగా వినకపోతే, ఎప్పుడో ఒకరోజు శృతి వున్నట్టుండి–

"ఆ విషయం ఆరోజు చెప్పలేదూ?" అంటుంది

"అవును–చెప్పావు" అంటే,

"ఏం చెప్పాను–చెప్పు?"

అంటే చెప్పాల్సిందే! లేకపోతే బుంగమూ


మాక్స్ ఫాక్టర వారి నుండి ప్రత్యేక కానుక
ఉచితం
MAX FACTOR
ELECTRIQUE
Talc
MAX FACTOR
ELECTRIQUE
Talc
ELECTRIQUE
ELECTRIQUE
1 చిన్న
ఎలక్ట్రిక్
సౌందర్యపు సబ్బు
ప్రతి
ఎలక్ట్రిక్ టాల్క్‌తో పాటు (100 గ్రా.)
2 చిన్న ఎలక్ట్రిక్ సౌందర్యపు సబ్బులు
ప్రతి ఎలక్ట్రిక్ టాల్క్‌తో పాటు (400 గ్రా.)

రాగలహరి

పెట్టుకుని "నువ్వుసరిగ్గా వినలేదు. లేకపోతే గుర్తుండదూ ?'' అంటుంది

అందుకే సరిగ్గా, శ్రద్ధగా వింటాడు చరణ్

తను నేర్చుకున్న పాటలు ఒక్కొక్కటీ పాడి వినిపిస్తుంది.

'కస్తూరి రంగ రంగ' పాట పాడుతుంటే ఆశ్చర్యంతో, ఆనందంతో మైమరిచిపోయే వాడు చరణ్

మళ్ళీ మళ్ళీ అడిగి మరీ పాడించుకునే వాడు అల్లరి చేస్తున్న కృతి కూడా ఆ పాట పాడితే అల్లరి ఆపేసి శ్రద్ధగా వింటూ నిద్రపోయేది అట్లా పిల్లలిదరూ తన పక్కన పడుకుని నిద్రపోతూంటే — పోయిన మనశ్శాంతి అంతా దక్కినట్టుగా హాయిగా అనిపిస్తోంది చరణ్‌కి — ఈ మధ్య ! అప్రయత్నంగా కృష్ణాజీ కళ్ళు — ఆ కళ్ళల్లో ప్రేమ గుర్తుకు వచ్చేవి !

*　　*　　*

ఆరోజు—పడుకున్నప్పుడు శృతి ఉషారుగా లేకపోవడం గుర్తించాడు చరణ్ !

"ఏం చిట్టితల్లి అట్లా ఉన్నావు ?" తల నిమురుతూ అడిగాడు.

జవాబుగా తండ్రిని పట్టుకుని ఏడ్చింది శృతి "ఏందుకమ్మా, నాతోచెప్పు—చెప్పవూ?" లాలనగా అడిగాడు.

"నాన్నా, ఆంటీ నన్ను కోప్పడింది." మళ్ళీ ఏడ్చింది.

"ఏ-ఆంటీ అమ్మా "

"గీతికా ఆంటీ — ఎదురింటి ఆంటీ.''

ఎప్పుడూ ప్రేమగా మాట్లాడే, ముద్దు చేసే గీతిక కోపంగా గద్దించేసరికి, రోషం, ఏడుపు రెండూ వచ్చాయి శృతికి.

పిల్లలంటే— ఎప్పుడూ కోప్పడే వాళ్ళు కోప్పడినా లెక్కచెయ్యరు. ఎప్పుడూ ముద్దు చేసేవాళ్ళు ఒక్కమాటన్నా సహించలేరు. అందుకే చాలా సేపటిదాకా అది తల్చుకుని—తల్చుకుని ఏడుస్తూనే వుంది.

(ఇంకా వుంది)



గతి శీలమైన నేటి ప్రపంచంలోని వత్తిడికి తట్టుకోవాలంటే,
చేవనిచ్చే వివా మీ కెంతో అవసరం.

వివా రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!

వివాలోని అధికమైన పుష్టికరణ మూలంగా, దీనిలో శక్తి
నిచ్చే మాల్ట్, కండరాలను పెంపొందించే ప్రోటీన్లూ ఉన్నాయి.
అవి మీకు, అంటే కావలసిన శరీర శక్తిని పెంపొందిస్తాయి.

వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రి పూట!

పడుకోబోయే ముందు, వేడి వివా ఒక కప్పు తీసుకుంటే అది మీకు
సహజమైన పద్ధతిలో నిద్ర పట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్న లేచేసరికి,
తాజాగా ఉంటారు, నిద్ర లేచే దాకా పోయిన శక్తిని
సమకూర్చుకున్నట్టే ఉంటుంది!
వివా లేకుంటే జీవితంలో ఇంత ఆనందం ఏర్పడుతుందా మరి?

వివా ఎక్కువ విలువ నిస్తుంది!

ఒక్క కాఫీ లేదా టీ ఖరీదుకి ఆరోగ్యాన్నిచ్చే మరే ఇతర పానీయాలకైనా
[illegible]



వారఫలం

6-3-1981 శుక్రవారం మొదలు
12-3-1981 గురువారం వరకు

మేషం:—అనుకూల గోచారం గల వారం. ఆశించిన విషయాలు ఆనందంగా, ఆశించినట్లే నెరవేర గల సమయం. ధనాదాయ లోపం లేదు. వ్యాపారం సాఫీగా సాగటమే గాక, ఇటీవల గావించిన మార్పులు లాభదాయకములే. అలాగున్నా యింకా ఆశించిన ఫలితం అందుకోవటం జరుగదు. స్త్రీలకు: సుముఖత గల వారం.

వృషభం:— బంధు, మిత్రుల రాక, వ్యాపారమో ఉద్యోగ విషయమో— సంతానం యొక్క విద్యాభివృద్ధి విషయమో చర్చకు రాగల వారం. ఫలదాయకమయ్యే వారం కూడా. చాలమందికి రాజకీయంగా అనుకూలత చేకూర్చగల సమయం. స్త్రీలకు: ఉద్యోగావకాశాలయందభివృద్ధి, ఆదాయం గల వారం.

మిథునం:— సజ్జన గోష్ఠి, సాధుస్వభావం గల మిత్రుల సహాయం, పత్రికా ప్రకటనకు సంబంధించిన వ్యాపారమయితే లాభం గడించటం, విద్యావ్యాసంగం రాణించటం, సాహితీ పరులకు లాభదాయకమైనది. గౌరవాన్ని పెంచే అవకాశాలు లభించటం వారఫలం. స్త్రీలకు: కార్యభారం, విద్యా వైజ్ఞానిక రంగాలలో అభివృద్ధిని సూచించేవారం.

కర్కాటకం:—ధనం చేతికందే అవకాశమున్నది. అప్పుగా యితరులకు డబ్బు యివ్వ వలసిన పరిస్థితి యేర్పడుతుంది. అలా యివ్వటం ఏ విధంగా మంచిది కాదు. కష్టాలు కోరి తెచ్చుకున్నట్లే అవుతుంది. స్త్రీలకు: క్రీడావనిలో సదవకాశాలు లభించగలవు. ఉద్యోగాభివృద్ధిని సూచించే వారం.

సింహం:— మొదటి మూడు దినాలు, కృషి లోపం లేకుంటే మీరు సాధించలేని విషయాలుండవు. మాటకు మన్నన, గౌరవం లభించగలదు. గౌరవార్హమైన పదవి గాని, సభా కార్యక్రమంలో పాల్గొనుట గాని జరుగుతుంది. డబ్బు అందుతుంది. సంఘంలో ముఖ్య వ్యక్తులను కలిసికొంటారు. స్త్రీలకు: సంఘ గౌరవం బంధు ప్రీతి గలవారం.

కన్య:— ఏ విధంగా చూచినా, మేలు గాని, ఆదాయం గాని, కృషిలో గుర్తింపు గాని, గౌరవం గాని, పరపతి పెరగటం కాని లభ్యం కాని వారం. రాజకీయంగా కొన్ని యిబ్బందులు తటస్థించనున్నవి. ఉద్యోగంలో చికాకులు సంభవించనున్నవి. అందుకు తోడు ఆరోగ్యం చెడిపోవచ్చు స్త్రీలకు: రచనా వ్యాసంగం ఫలించటం, నూతన వస్త్రాభరణాదులు కొనుగోలు చేయడం జరుగగలదు. ఉద్యోగంలో పెంపు సమకూడ గలవారం

తుల:— గోచార శని, గురు గ్రహాలు, రాశి వ్యయస్థితులగుట, మరికొన్ని గ్రహాల వలన అనుకూలత సంభవించక పోవుట, అధిక వ్యయం సంభవించుట, ఉద్యోగంలో మార్పులు వచ్చుట— కృషి మాంద్యం కల్గుట గమనించ గలరు. స్త్రీలకు: గృహానందం, సంతానం మూలాన శాంతి, ప్రయత్నాలలో ఆశాభంగం గల వారం.

వృశ్చికం:— అన్ని విధాలా మేలైన వారం. కుటుంబ సభ్యులలో మాత్రం ఆరోగ్యలోపం వలన మీకు కొంత అశాంతి చేకూరవచ్చు. ధన ధాన్యాదుల వలన సుఖసంతోషాలుంటాయి. నూతన వ్యాపార ప్రయత్నాలేవో గావించనున్నారు. ఆలోచించి మరీ దిగండి. స్త్రీలకు: వస్తుసేకరణ, కృషిలో ఆనందం, క్రీడావనిలో విశేషాదరణ, లబ్ధి గలవారం.


ధనుస్సు:—వారమంతా ఏవో చికాకులతో, మానసిక శాంతి లోపించ నున్నది. ఎంతో చాకచక్యంగా శాంతంగా, నిబ్బరంగా అన్ని రంగాలలో సంచరించుట ఎంతైనా అవసరం. ఆరోగ్య విషయములో కూడా జాగ్రత్త పడాలి. రాజకీయవాదులకు, ఆశించిన విషయాలలో ఆశాభంగం కలుగవచ్చు. స్త్రీలకు: నూతనోత్సాహం, నూతనావకాశాలు, నూతన విషయాలు తెలిసికోగలవారం.

మకరం — ఆరోగ్య లోపం లేదు. అయినా శాంతికి భంగం రాగలదు. దాయాదుల వలన, కుటుంబంలో వయసు మీరిన వారి మూలాన యిబ్బందులుండ గలవు. స్థిర చరాస్థుల విషయమై జాగ్రత్త పడవలసిన వారం. స్త్రీలకు: రాజకీయముగా, విద్యా వైజ్ఞానికంగా, క్రీడావనిలో కూడ సదవకాశాలు లభించగల వారం.

కుంభం.— సుఖ శాంతులు లోపించగలవు. ఆరోగ్యలోపం కూడా కనిపించ గలదు. వ్యాపారం చాల మందంగా సాగుతుంది. ఆశించిన కార్యాలు సక్రమ పద్ధతిలో జరిగే అవకాశం లేదు. రాజకీయంగా చిక్కులుండ గలవు. అధికారులమూలాన ఆయా రంగాలలో యిబ్బందులుండ గలవు.

మీనం.— చాతుర్యంతో ఆశించిన పనులు నెరవేర్చుకోగలుగుతారు. రచనా వ్యాసంగం ఫలించ గలదు. అప్రయత్నంగా ధన లబ్ధి గల వారం. అయినా మీ తాలూకు వస్తువులు మతి మరపు మూలాన పోయే అవకాశమున్నది. రాజకీయంగా ఫలాపేక్ష గలవారికి అనుకూల వారమే. కృషి చేయండి. స్త్రీలకు: ఉద్యోగంలో అభివృద్ధి, కొత్తవారికి కొన్ని అవకాశాలున్నాయి. స్వల్పంగా ధనాదాయం కూడా గల వారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి


తెలుపుదనం! తెలుపుదనం!
అసలైన నిజం!
107
DETERGENT WASHING BAR
WASHES SPOTLESSLY CLEAN
107 SPECIAL
ఎక్కువ తెల్లదనాన్నిస్తుంది!
ఎక్కువ మెరగనిస్తుంది!
ఎక్కువ బట్టలను ఉతుకుతుంది!
ఎక్కువ మన్నిక నిస్తుంది!
అధిక ఉతుకులకు
107 స్పెషల్
డిటర్జంట్ బార్
107 SPECIAL
తయారుచేయువారు:
అల్ట్రామెరైన్ & పిగ్మెంట్స్ లిమిటెడ్
రాణిపేట-632 403
CRITERION UP 3744 TE



పద్మభూషణ్ "మృణాల్"

[ఇటీవలే 'అకలేకర్ సంధాన్' అనె బెంగాలీ చిత్రాన్ని నిర్మించిన పద్మభూషణ్ మృణాల్ సేన్, అవకాశం లభిస్తే భగల్‌పూర్ అంధుల ఉదంతం పైన కూడా చిత్రాన్ని నిర్మించగలనన్నారు దర్శకుడుగా రజతోత్సవ సంవత్సరాన్ని చేరుకున్నారు శ్రీ మృణాల్ సేన్. 8వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో మృణాల్‌దా పాత చిత్రాల ప్రదర్శనను ఉత్సవ సంఘం ఏర్పాటు చేసింది — ఈ చిన్న యింటర్వ్యూ ఆ సందర్భంగా చేస్తున్నాను.]

ప్రశ్న మీ చిత్రాలలో కరువు కాటకాలు, దారిద్ర్యం, దైన్యత మొదలైన అంశాలకే ఎక్కువగా చోటిస్తుంటారు గదా – ప్రత్యేక కారణం ఏదయినా వుందా ?

మృణాల్ సేన్ . నేను నా కాలంలో నా చుట్టూ వున్న సమాజానికి చెందిన వ్యక్తినే అన్న విషయం గట్టిగా విశ్వశిస్తున్నవాణ్ణి గనుక నా కళ్ళెదుట తాండవిస్తున్న ఈ దారిద్ర్యం, దైన్యత, సాంఘిక దురన్యాయాలను అనుక్షణం చూస్తూ ఏమీ ఎరగని విధంగా వుండలేను. చిత్ర నిర్మాతగా నాకు కనబడుతున్న నిజాన్ని చెప్పడానికే కృషి చేస్తుంటాను.

ప్రశ్న మీరిలా చేస్తుండడం వల్ల, మీ చిత్రాలు విదేశాల్లో ప్రదర్శింపబడుతున్నప్పుడు మన దేశానికి చెడ్డపేరు వచ్చే ప్రమాదం లేదూ?

మృ॥ సే॥. ఐతే మంచిపేరు ఎలా తెచ్చుకోవాలంటారు ? అబద్ధాలు ప్రచారం చేస్తూనా ?

ప్రశ్న కానీ మీ చిత్రాల్లో కనబడేదే పూర్తి నిజం కాదుగదా ! దారిద్ర్యం, దైన్యతలతోబాటు ఐశ్వర్యం, ప్రగతి కూడా వున్నాయి కదా ! కానీ మీరు ఒక తరహా జీవితాన్నే ఎందుకు ఎన్నుకున్నారు ?

మృ॥ సే॥ : ఒక చిత్ర నిర్మాతగా ఏ తరహా ఇతివృత్తాన్ని ఎన్నుకోవాలన్న విషయంలో నాకు పూర్తి స్వాతంత్ర్యం వుందనుకున్నానుకనుక

ప్రశ్న : మీరు ఎన్నుకున్న ఇతివృత్తాలలో తరచుగా సమస్యలను పైకెత్తి చూపించి వదిలేస్తుంటారు. పరిష్కార మార్గం చూపడానికి ఎందుకు ప్రయత్నించరు ?

మృ॥ సే॥ : నేను పదవి చేపట్టిన మంత్రిని కాదు గనక. సామాన్య ప్రజని ఉత్తేజపరచి సమస్య నెదుర్కొనేందుకు సన్నద్ధులను చేయగలిగితే నాకది చాలు.

ప్రశ్న మిమ్మల్నిగానీ, మీ చిత్రాలనుగానీ ఎవరైనా విమర్శిస్తే దాన్ని భరించేందుకు మీరు సిద్ధమేనా ?

మృ॥ సే॥ : విమర్శకు నేనెప్పుడూ జడుసుకోలేదు ఆ మాటకొస్తే, ఎన్నోసార్లు ఎంతో మంది నన్ను విమర్శించారు. నాకో అలవాటుంది విమర్శ ఎదురైన వెంటనే నన్ను గట్టిగా సమర్థించుకోడానికి ప్రయత్నిస్తాను. కానీ, ఆ తర్వాత ఒక్కణ్ణే వున్నప్పుడు మరోసారి దాని గురించి ఆలోచిస్తాను. ఆ విమర్శలో మంచి సూచన వుంటే నా అభిప్రాయాన్ని దిద్దుకుంటాను. బహుశా ఇందువల్లేనేమో, నేనొకసారి చేసిన వ్యాఖ్యను నేనే మరొకసారి ఖండించేస్తుంటాననే నింద నా మీద కొన్నిసార్లు పడింది.

ప్రశ్న : మీ చిత్రాలలో డాక్యుమెంటరీ చిత్రాల ఛాయ తొంగిచూస్తూ వుంటుంది ముఖ్యంగా బెంగాలీ కాక, ఇతర భాషలలో నిర్మించిన మీ చిత్రాలలో ఇది కనిపిస్తుంది పాత్రల నటన, సంభాషణ పూర్తిగా మీరనుకున్న విధంగా వుండకపోవచ్చనే భయంతో ఈ విధంగా చేస్తుంటారా ?

మృ॥ సే॥ : అదేం కాదు. నేను తీసిన కథా చిత్రాలన్నిటిలో ఎక్కువగా ఈ ధోరణే కనబడుతుంది. దానిక్కారణం చాలాకాలంగా డాక్యుమెంటరీ టెక్నిక్‌తో ఊహా చిత్రంగా నడిచే కథా చిత్రాన్ని జోడించి తీయడం ఎట్లా అభిలాష పెంచుకున్నాను. ఇది చేయడం వల్ల ఆ చిత్రానికి ఓ కొత్తదనం, ప్రత్యేక ఆకర్షణ, ఎవరైనా నమ్మగలిగే విధంగా వుండే మంచి ఆధారం ఏర్పడతాయి.


ప్రశ్న : మీరు ఇతర భాషల్లో చిత్రాలను చాలా తీసారు. ఇప్పుడేదైనా కొత్త భాషలో చిత్రాన్ని నిర్మించాలనుకుంటున్నారా ?

మృ॥ సే॥ : అవును. మళయాళంలో నిర్మించాలనుకుంటున్నాను. అంతేగాదు – స్వాహిలి బంతస్ భాషల్లో కూడ నిర్మించగలనేమో !

["సత్యప్రభ"]

లాన్సర్

స్టెయిన్‌లెస్ బ్లేడు



ప్రతి క్షౌరములో మృదుత్వాన్ని సుఖాన్ని చేకూర్చటానికి

లాన్సర్ బ్లేడు యొక్క ప్రత్యేకముగా తయారు చేయబడిన పదునైన అంచులు ప్రతి క్షౌరాన్ని మృదువుగాను సుఖంగాను చేయడమేకాక ఎంతో తృప్తినిస్తుంది.

ఈ ఉదయమే లాన్సర్‌కు మారండి.



ఒక బ్లేడు ధర
25 పైసలు
స్థానిక పన్నులు
అదనము

లాన్సర్ – మృదువుగా క్షౌరము చేయు బ్లేడు

మార్కెట్ చేయువారు : టి.టి. కృష్ణమాచారి అండ్ కో. మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ

Imageads-TTK-1274 Tel

సీరియల్

స్పందన

మంధా వెంకట రమణారావు

(గత సంచిక తరువాయి)

అప్పారావు చెల్లెలి పెళ్లి బ్రహ్మాండంగా చేసేడు.

వీధంతా పందిరి . విద్యుద్దీపాలు — ఊళ్లోని హోటళ్లన్నీ బుక్‌చేసి మగపెళ్లి వారికి బస ఇచ్చేడు వాళ్లకి విడిదిలో విస్కీ, బ్రాందీలు నింపేసేడు. వారి కులంలో అదో గొప్ప — పెళ్లి పందిరిలో రికార్డ్ డాన్సులు ఏమిటి, బుర్రకథలేమిటి — మతాబులు, చిచ్చుబుడ్లు, అవుట్లు ... మూడు రోజులు కళ్లకీ, చెవులకీ తెరిపినివ్వలేదు — బ్యాండ్ మేళంకి సాయం లౌడ్ స్పీకర్లు — ఊళ్లోని పెద్దలనందరినీ పెళ్లికి ఆహ్వానించేడు. అంతా వచ్చి ఆశీర్వదించి వెళ్లేరు ఎందుకంటే అప్పారావు ఇప్పుడు లాకాయి లూకాయి వాడుకాదు లారీ ఓనరు . బస్సు ఓనరు . . వర్క్‌షాప్ ఓనరు .. అంతేకాక హైదరాబాద్‌లో మంత్రివర్గంలో ఒకచిన్న మంత్రితో బాగా పలుకుబడి ఉన్నవాడు—ఆ చిన్న మంత్రి, మంత్రికాక ముందూ, ఎం. ఎల్. ఏ కాకముందూ అప్పారావు దగ్గర ఎన్నో ఆర్థిక అనార్థిక సాయాలు పొందినవాడు.

చెల్లెలికి బాగా సారెపెట్టి అత్తవారింటికి అంపేసేక అతడికి పెద్ద బరువు దిగిపోయినట్టయింది!

ఈ పెళ్లి జరిగిన వారం రోజులూ చంపా పెళ్లివారింటే ఉండి అన్ని పనుల్లోనూ పెద్దరికం వహించవల్సి వచ్చింది. అప్పారావేకాక, అతడి తల్లీ, పిన్నీవచ్చి చంపాని తీసుకవెళ్లేరు ఆమె ఉంటేనే తప్ప పనులు జరగవని. పెళ్లిలో మాంసంకి సంబంధించిన వంటలులేవు కాబట్టి, ఏమేం పిండి వంటలు చెయ్యాలో పురమాయింపులన్నీ చంపావే. వంట బ్రాహ్మణులు, పురోహితులూ అందరూ ఆమె బెత్తాయింపు కింద పనిచేసేరు. పెళ్లికి ఏం ఖర్చు చెయ్యాలో, ఏం మానాలో, ఎక్కడ దుబారా జరగకూడదో, ఎక్కడ ఖర్చు అవసరమో ప్రతిదీ చంపా సలహా తీసుకొని అప్పారావు చేసేడు. పెళ్లి కొడుకు వారు పిల్లకి నగలు పెట్టేరు — ఆ నగలూ ఎంపిక చంపామీదే వేసేరు. పెళ్లికుమార్తె బట్టలూ చంపా ఎంపికే. పెళ్లి జరిగిన మూడురోజులూ ఏ చిన్న సమస్య వచ్చినా అప్పారావు "వెళ్లి చంపా నడగండి !" అనేవాడు. ఇలా పెళ్లి మూడురోజులూ ప్రతిచోటా చంపా నక్షత్రంలా మెరిసిపోయింది

ఊరంతా ముక్కుమీద వేలేసుకోడం వేరే సంగతి — ఈ అప్పారావెవడు ? ఈ చంపా ఎవరు ? ఈమె పెళ్లి తగుదునమ్మా అని అక్కడ, ఆ కాపు ఇంట్లో పెళ్లిలో తైతక్కలాడ్డం ఏమిటి? మాంసం తింటున్నామని చెప్పి దుమ్ములు మెడలో వేసుకుంటారా? ఈమెకి అతగాడిమీద రోకు ఉండొచ్చు.. తిరగొచ్చు ... కాని ఇలా డప్పువేసి చాటుకోవాలా ? ఛీ ! ఛీ! తల్లీ, తండ్రీ పరువు తీసేసింది ?

ఇటువంటివీ, ఇంతకన్న తీవ్రమైనవీ మాటలు ఎందరో తమలో తాము అనుకున్నారు. శ్రీనూ, మీనాక్షీ అయితే చంపాకి వ్యక్తిగతంగా తమ అయిష్టాన్ని చెప్పేరు చిన్నప్పట్నించీ అప్పారావు తెలుసు కాబట్టి పెళ్లికి వారూ వచ్చేరు విశాఖపట్నం దారికడాకు మీనాక్షి భర్తకి నూరిపోస్తూనే ఉంది తన చెల్లెళ్ల ద్వారా చంపా ప్రతాపం తెలిసినంత వట్టుకు — "మీనామెతో ఖచ్చితంగా చెప్పకపోతే మన పరువుపోతుంది ! మీకేం ఇక్కడున్నారు ! నాన్న, నా అన్నలూ ఎలా తలెత్తుకు తిరగాలి ? నా చెల్లెళ్ల పెళ్లి ప్రాస్పెక్ట్స్‌కి దెబ్బ తగుల్తోంది ! "అదుగో ఆ కాపోడితో తిరుగుతోంది ... దాని అన్న మామగారు ... దాని అన్న బావమరుదులు !" అని అంటారు !"

చంపాని ఒంటరిగా కలిసినప్పుడు శ్రీను తన ఉద్దేశం ఖచ్చితంగా చెప్పేడు — "చంపా ! నువ్వు ఆ అప్పారావుతో పులుసుకు తిరగడం ఇంక మంచిది కాదు ! నలుగురూ నాలుగు విధాలా అనుకోడం మాట అటుంచి నీకే నష్టం కలుగుతోంది — నీ గుణం గురించి అందరూ శంకించడం నీకు మాత్రం బాగుంటుందా ? నా మామగారూ .అతడి పిల్లలూ వీరందరికీ ఒక స్టేటసుంది కదా నీ గురించి నలుగురూ నాలుగు మాటలూ అంటే వాళ్లపరువేం కావాలి ?" ఇలా పెద్ద ఉపన్యాసం ఇచ్చేడు.

చంపా జవాబివ్వకుండా అడిగింది..."చెప్పడం అయిందా అన్నా ?"

"అయింది . ! చెప్పింది అర్థం కాలేదా ?"

"అయింది ! ఇంత కాఫీ తాగు !"

"నీ జవాబు వినాలని ఉంది !"

"నీకు నామీద నమ్మకం పోయినప్పుడు నేనేం చెప్పినా లాభంలేదు. అప్పారావు మన కుటుంబంలోని మనిషి వంటివాడు అతడు నాన్నకీ, అమ్మకీ, నాకూ చేసిన సాయం నువ్వు తెలుసుకున్నా మరిచిపోయేవు నీకు నీ అత్తమామలూ, మరదళ్లూ, బావమరుదులు వీరే ఆరాధ్య దైవాలైయ్యేరు నాన్న రిటైరయి, అమ్మ మంచానపడి ఉన్నప్పుడు ఈ నీ మామగారి వర్గం తిరిగి చూసి వంగి వాలనైనాలేదు ! మా వదిన నిన్ను ఇటుకేసి చూడనివ్వనన్నాలేదు ఆ గడ్డు రోజుల్లో ఆడదాన్ని నేనొక్కర్తినీ ఎలా నెట్టుకు రాగల ననుకున్నారు మీరు — ప్రతి క్షణం అప్పారావు అండగా నిలిచేడు అప్పుడు ఎవ్వరికీ పోని పరువు, ఇప్పుడు నేను అతడి ఒక్కే ఒక్క చెల్లెలు పెళ్లిలో సాయపడితే పోయిందా ? నా మంచీ చెడూ ప్రవర్తన మీ పరువుని ఎక్కువ చేసేలేక తక్కువ చేసేశక్తి కలిగి ఉంటే నన్నుకాని, నాన్నా అమ్మల్ని బతికున్నప్పుడు కాని మీరెందుకూ ఒక్కనాడన్నా మంచీ చెడూ అడిగి ఆదుకోలేదూ ?"

"అంటే నీ గురించి వీరి అభిప్రాయం తప్పని అంటావు ?" శ్రీను ముఖం చిన్నపుచ్చుకొని అడిగాడు.

"వాళ్ల అభిప్రాయాలతో నాకు సంబంధం లేదు — అది తప్పో రైటో నేను ఎవరితోనూ వాదించి నన్ను నేను కించ పరచుకోనవసరమూ లేదు !"

"అంటే ఇంక మా ఎవ్వరి అభిప్రాయాలూ నువ్వు పట్టించుకోనంటావ్ ?"

"మంచి ఉంటే వింటాను . . చెడు వినను!"


"నే చెప్పింది చెడా ? నీ మంచి గురించే చెప్తుంట !"

"నా ప్రవర్తన చెడుగా ఉందన్నావ్ ? నన్ను అనుమానించేవ్...నీ భార్య మాటమీద వచ్చి నన్ను అవమానిస్తున్నావ్ ! అన్నవి ... ! నువ్వనొచ్చు .. నేను పడొచ్చు .. కాని నా మంచి గురించి చెప్తున్న దేమిటి నువ్వు ? నా మంచేమిటో ఎప్పుడన్నా ఆలోచించేవా అన్నా? నీ మంచి నువ్వు చూసుకున్నావు.. ఒప్పుకుంటాను ... నిన్నెప్పుడన్నా మేం పల్లెత్తు మాటన్నామా ? నా బతుకేదో నే బతుకుతుండగ నీకొచ్చిన కష్టమేమిటి ?"

"నువ్వు పూర్తిగా మారిపోయేవ్ చంపా ! ఇంత బరితెగించి పోతావనుకోలేదు !" కోపంగా అన్నాడు శ్రీను

"మనుష్యులు మారతారు .. మార్పు సహజం

జరిగిన కథ-17 · చంప నాన్న కాశీపతి చాలీచాలని జీతంతో ఆ ఇంటిని అలానే నెట్టుకొస్తుంటాడు. చంప నాన్నమ్మకి వోపిక ఉన్నంత కాలమూ చాకిరీ చేయించుకొన్న కొడుకులూ, కూతుళ్ళూ ఆమెకు వోపిక తగ్గడంతో ఆమెను పోషించటానికి వంతులుపడ్తారు. గతంలో తన కంపాస్ బాక్స్ దొంగిలించిన అప్పారావ్‌ని తన పుట్టినరోజు అని చెప్పి తన ఇంటికి నాన్న చెప్పగా ఆహ్వానిస్తుంది చంప. అనుకోకుండా అనేకమైన ఖర్చులు నెత్తిన పడడంతో ఇల్లు అమ్మగా వచ్చిన తన వాటా మొత్తం ఖర్చయిపోతుంది. ఈలోగా చంపా పెద్దమనిషయి కూర్చుంటుంది. రామంని వైజాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పిస్తాడు నాన్న చంపా కాలేజీలో చేరుతుంది తాము చేసుకున్న పెళ్లి ఒప్పందం ప్రకారం లాయర్ ప్రకాశరావు శ్రీనుని మెడికల్ కాలేజీలో చేరేట్లు చేస్తాడు. రామం, లిల్లీలు ప్రేమించుకొంటారు. రామం, లిల్లీల పెండ్లి అయిన తరువాత వాళ్లు హనీమూన్ యాత్రకి వెళ్లి తిరిగి వస్తారు తను చదువుకున్న స్కూల్లోనే ఉపాధ్యాయిణిగా చేరుతుంది చంప. శ్రీను, మీనాక్షిల పెండ్లి ఆడంబరంగా జరిగిపోతుంది. లిల్లీ రామం దగ్గరికి చేరుకొంటుంది రామం లిల్లీని పెళ్లి చేసుకున్నాడన్న నిజం తెలిసిన అమ్మ నిద్ర మాత్రల ప్రభావంతో ప్రాణం పోగొట్టుకోగా, చంపా కుమిలిపోతుంది. అమ్మ పోయిన బాధ నుండి పూర్తిగా కోలుకోని చంపా నాన్న కూడా పోవడంతో ఆమె దిక్కులేని దౌతుంది. అమెరికాలో ఓ స్నేహితుని కోరికపై అతని ఇంటికి పార్టీకి కారులో వెళ్లి తిరిగివస్తున్న రామం యాక్సిడెంట్‌లో మరణిస్తాడు. చంపాని తన చెల్లెలి పెళ్లికి అప్పారావ్ ఆహ్వానించగా వస్తానని మాట యిస్తుంది



కదా అన్నా! నేను నిజాయితీగ, స్వతంత్రంగా బతుకుతున్నాను – ఆడజాతికి అవమానం కలిగే పనులేమీ చెయ్యలేదు! చెయ్యను!''

''పెళ్లి పెటాకులూ లేకుండా ఎన్నాళ్లిలా ఉంటావ్?''

''అది నీ బాధ్యత కాదా అన్నా? అది నువ్వు వదులుకున్నప్పుడు నన్నా ప్రశ్న ఎలా వేస్తున్నావ్?''

అప్పుడు కాస్తసేపు ఆలోచించి శ్రీను అడిగేడు కాస్త బెదురుగా ''ఆ అప్పారావు ఉద్దేశమేమిటి?''

చంపా ఆశ్చర్యపోయి అడిగింది ''అంటే?''

శ్రీను తికమక పడ్డాడు. ''అంటే. పెళ్లి చేసుకోకుండా మొఖ్లీసుగా అతిడెందుకున్నట్టు?''

''అది అతడ్నే అడుగు! నన్నడగడంలో నీ ఉద్దేశం?''

శ్రీను జవాబు చెప్పలేకపోయేడు. ''నిన్ను విశాఖపట్నం తీసుకపోతాను ఈ ఉద్యోగంకి రాజీనామా చెయ్యి. మంచి సంబంధం చూసి పెళ్లిచేసి నువ్వు నామీద వేసిన ఆరోపణని దించుకుంటాను!'' ఈ మాటలు మీనాక్షి చెప్పమంది చంపాని తన దగ్గరికి తెచ్చేసుకుంటే ఆమె ఆటలు కడతాయి – తన తండ్రి ఎరువూ నిలబడుతుంది ఏదో ఓ సంబంధం చూసి మెడకు ఏంచి మూడు ముళ్లూ వేయించివచ్చు

''ఈ ఉద్యోగం మానేసి ఏ పాటా లేకుండా అక్కడ కూర్చోడం నా కిష్టంలేదు వదినకి లోకువయి ఆమె అనే సూటీ పోటీ మాటలు పడుతూ, నీ పిల్లలకి ఆయాగా చాకిరీ చెయ్యమని ఆమె పురమాయిస్తే చేసేదిలేక చేస్తూ పడి ఉండడం నాకు మరి సాధ్యం కాదు ఆ వయసు దాటిపోయింది! మంచి సంబంధం చూస్తానన్నావు! చూడన్నయ్యా! నా కెటువంటి అభ్యంతరమూ లేదు!'' ఆ మాటలు బాగా శాంతంగా గంభీరంగా లంది చంపా

శ్రీను కాఫీ తాగకుండా లేచి వెళ్లిపోయేడు కోపంగా – చంపా నిట్టూర్చింది! వీరంతా వీరి పరువు ప్రతిష్ఠలకోసమే ప్రాకులాడతారు కాని, ఎదుటివారి గురించి ఆలోచించే రకం కాదు! ఎంత స్వతంత్రత ఇచ్చేరు నాన్న ఈ అన్నలకీ, తనకీ? అంత ఉదారంగా, ఉదాత్తంగా పెంచేరు ఆ స్వతంత్రత నుపయోగించుకొని జీవితంలో పైకి వెళ్లిన ఈ అన్న, తనకీ అదే స్వతంత్రత పనికి రాదంటున్నాడు! ఏం మనుష్యులు!

40


మళ్లా జీవితం మూసలో పడిపోయింది. చంపాకి స్కూలూ ఇల్లూ వంటా తిండీ

శ్రీను ఏ పెళ్లి సంబంధమూ చూడలేదు ఎక్కడుంది అతడికి తీరిక! తారా పధాన్నందుకుంటున్న ప్రాక్టీసే చూసుకుంటాడా. నేలమీద కనిపించని చెల్లెలి భావికోసమే ప్రయత్నిస్తాడా? మీనాక్షి మరి పరువు ప్రతిష్ఠల సంగతి ఎత్తడం మానేసింది పోయింది చంపా పరువే కాని తమది

పై వారమే * రాగబంధితులు * సీరియల్!







క్యాడ్‌బరీస్ ఎక్లైర్స్
కేవలం దీన్లోనేఉంది అసలైన చాక్లెట్

కాను ! ఇప్పుడామెను తెచ్చి ఇంట్లో పెట్టుకుంటే ఉన్న పరువు కాస్తా పోక మానదు ! కాబట్టి ఆమె గురించి మరి పట్టించుకోపోడమే ఉత్తమం!''చంపా!? ఎవరూ ? ఒహో ... ఆమే ! ఆమెకీ మాకు ఏనాడయో అన్నీ తెగతెంపులయిపోయేయి! ఇల్లుంది! ఉద్యోగం ఉంది ! తెగ మిడిసిపాటు ! మా మాటలు విషమయ్యేయి ! మరామె మాకేం కాదు !'' అన్న ధోరణిలో మాటలనేది ఒక వేళ ఎవరన్నా చంపా సంగతి అడిగినప్పుడు

అప్పారావు తల్లి పోయింది ఈలోగా జ్వరం వచ్చింది . . అది టైఫాయిడయింది. ముసలితనం మందులని పని చెయ్యనివ్వలేదు . ఆ సంగతి అప్పారావు వచ్చి కన్నీళ్ళతో చెప్పినప్పుడు తల్లి అంటే ప్రాణ సమానంగా చూసుకొనే అప్పారావు మీది సానుభూతితో చంపా కళ్ళలో కూడా నీళ్ళు తిరిగేయి. ప్రతి కొడుకూ తల్లినలా చూసుకుంటే ఎంత బాగుణ్ణు ! భర్తవల్ల ఆమెకేనాడూ సుఖం లేకపోయింది సుఖపడ్డదేదో కొడుకులందుకు వచ్చాకే

అప్పారావు చంపా ఇంట ఆమె గదిలో ఒంటరిగా కూర్చుని కన్నీరు కారుస్తూ ''నాకింకెవరూ లేరు చంపా !'' అన్నాడు చంటి పిల్లాడిలా

చంపాకి అతడిమీద ప్రేమభావం పెల్లుబికింది ఆ ప్రేమభావంలో మాతృత్వం, సోదరిత్వం, స్నేహం, స్త్రీ పురుష ఆకర్షణ అన్నీ మిళితమయ్యేయి కుర్చీలో తల వంచుక కూర్చున్న అతడి దగ్గరికి వెళ్ళి, అతడి తల తన చేతుల్లోకి తీసుకొని ఆవేశంగా అంది చంపా ''నే లేనా ?''

అతడు తలెత్తి ఆమె కళ్ళలోక చూసి, ఆమె ప్రేమతో నిండిన చూపులకి ఆశ్చర్యపోయి, తరవాత ఆమె చేతులు తన చేతుల్లోకి తీసుకొని . చంటి పిల్లాడిలా ఏడుస్తూ అన్నాడు ''నిజమా ! చంపా ! నన్నొదిలిపెట్టేనా ?''

''వదల్ను !'' అతడి కన్నీరు పైటచెంగులో తుడుస్తూ అంది చంప !

ఆ అనుభూతి క్షణికం ఆ ధైర్యం దొరికాక అప్పారావు మనసులోని దిగులు . బరువు దిగిపోగా, కుర్చీలోంచి లేచి కళ్ళు తుడుచుకుని. ''పద చంపా ! అమ్మ శవం వెళ్ళాలి ! అమ్మని చూస్తే నాకు దుఃఖం ఆగకుండా ఉంది !''

''పద !''

చంపా అతడితో వెళ్ళింది. ఇది స్నేహ ధర్మమా . ప్రేమ ధర్మమా .మానవత్వమా. ఆమెకి తెలీదు ఈ క్షణం ఆమె మనసులో ఏ సందేహాలూ లేవు ..

*   *   *

తమ ఇద్దరి మధ్యా చిన్ననాటినుండీ ఏర్పడుతూ వచ్చిన ప్రేమబంధం, పుట్టి పెరిగి పుష్పించిన అనురాగం అనే పూల చెట్టు తమ మనసుల నిండి బాహాటంగా బయటపడి, తమ ఇద్దరూ ఒడుపుగ ఇన్నేళ్ళయి తప్పించుకుంటున్న నిజాన్ని ఎదుర్కొందుకి, అతడి తల్లిపోయి, పై సన్నివేశం ఏర్పడినప్పుడుకాని వీలుపడింది కాదు.

తమ మనసులు ఒకరి ముందు ఒకరివి బహిర్గతమయ్యాక వారిమధ్య ఇదివరకటి హాస్య ధోరణీ, చలాకీ సంభాషణపోయి, గంభీరత, సిగ్గు, ఒకరి కొకరు ఎంతో విలువైనవారన్న నిజం తెలుసుకున్నప్పటి ఉదాత్తత చోటు చేసుకున్నాయి. ఇంక ఒకరి నించి ఒకరు తప్పించుకొనే ప్రశ్నలేదు అన్న సమాధానం ఎదురుగా కనిపించింది. ఈ అందమైన పూల చెట్టు తమ మనసుల మధ్య ఇన్నేళ్ళయి పుట్టి పెరుగుతున్నా ఆ సుమాలని మాలలగా గుచ్చుకొని ఒకరి కంఠసీమని ఒకరు ఎందుకలంకరించుకోలేదిన్నాళ్ళూ ? ఏమిటా భయం ? ఎందుకా జంకు ? ఇప్పుడింకేం చేయాలి ? ఏం జరగాలి ? ఈ ఆఖరి ప్రశ్నలకి జవాబు ఇద్దరికీ తెలుసు ... కాని ఎవరా సంగతి ముందుగా ఎత్తేది ? ఎలా ఎత్తేది ?

అప్పారావు తల్లి దినవారాలయిపోయేయి మరో రెండు మూడు నెలలు గడిచిపోయేయి

తన వ్యాపార వ్యవహారాలలో మునిగి తేలుతున్నా అప్పారావు ఇప్పుడు ఎప్పుడు వీలుపడ్డా వచ్చి ప్రతి వ్యవహారం గురించీ చంపాతో చర్చించడం అలవాటుగా పెట్టుకున్నాడు ఆమెతో మాట్లాడుతున్న ప్రతి సెకెండూ తన మనసులోని మాటని ఎలా బయట పెట్టడం అన్న ఆరాటం చంపా ఏమంటుంది ? కాదు పో ! అంటే ! అప్పుడు తనేం చెయ్యాలి ? ఎలా బతగ్గలడు ? అంతకన్న ఇలా ఆమె ఔనూ, కాదూ అనని పరిస్థితిలో, ఆమె కనిపిస్తే చాలనీ, ఆమె మాటలు వినిపిస్తే చాలనీ జీవితం గడిపీ కూడదా ?

ఒకనాడు అప్పారావు సాయంత్రం వచ్చేసరికి చంపా ఇంకా స్కూలునించి రాలేదు. ఆ ఇంటికుండే కప్పయొక్క రెండో తాళం చంపా అతడికిచ్చింది తను లేనప్పుడు వస్తే తలుపు తీసి కూర్చోమని. తలుపు తీసి లోనున్న కుర్చీలో కూర్చొని పుస్తకాలు తిరగేస్తూ ఉండగా పక్కింటి లత వచ్చింది. చంపా లేదని తెలిసినా, ఎన్నాళ్ళనుంచో తన మనసును దొలుస్తున్న ఒక ప్రశ్నకు జవాబు రాబడదామని తీసుకున్న నిశ్చయం ఇవాళ అమలు జరుపుదామనుకుంది -- చంపాతో ఎన్నిసార్లు కదిపినా ఆమె డొంకతిరుగుడుగా మాట్లాడుతూనే వచ్చింది

లతని చూడగానే అప్పారావు లేచి. ''చంపా రాలేదండీ... ఇంకా !'' అన్నాడు.

లత చిరునవ్వు నవ్వి. ''అందుకే వచ్చేను !'' అంది ఎదురుగా కుర్చీలో కూర్చుంటూ -- ఆమె ధోరణికి అప్పారావు కాస్త గాభరాపడ్డాడు -- అతడు ఎందుకు గాభరాపడుతున్నాడో ఊహించి లత చిరునవ్వుని మరోసారి ప్రసరించి ''భయ పడకండి ! మిమ్మల్ని ప్రేమిస్తున్నానని చెప్పడానికిరాలేదు!''అంది

అప్పారావు ఫకాల్న నవ్వేసేడు . అతడి మనసులోని బరువు పోయింది. ''నన్నెవరు ప్రేమిస్తారులెండి ! అవన్నీ సినిమాలకీ నవలలకీ కాలేజి పిల్లలకీ. నాక్కాదు !''

''అయితే మీరు రోజూ ఇక్కడి కెందుకొస్తున్నట్టు ? ఆ ప్రశ్న అడగడానికే వచ్చేను!'' లత సూటిగా అడిగింది..

అప్పారావు విస్తుపోయేడు ఔను ! ఎందుకు వస్తున్నట్టు ? ''చంపాతో మాట్లాడ్డానికి ?''

''చంపాతో ఎందుకు మాట్లాడాలి ?''

''లేకుంటే తోచదు...!'' అప్పారావుకి మరే జవాబూ తోచలేదు

''ఔను కదా ? మరి దాన్ని ఏమంటారు ?''

''స్నేహం అంటారు కదా ?'' అడిగేడు.

''రైట్ ! కాని మీ ఇద్దరి మధ్యా ఈ స్నేహం అన్నది ఉండొచ్చు ! కాని లోకమంతా మీ ఇద్దరి స్నేహం గురించీ మీరు అనుకున్నట్టు అనుకోడం లేదని మీకు తెలుసు కదా ?''

''అంటే చంపా గురించి చెడుగా అనుకుంటున్నారా?''అప్పారావుముఖంలోకిఆవేశంపొంగుకొచ్చింది

''ఎందు కనుకోరు ? ఇప్పుడు మిమ్మల్నీ నన్నూ ఇలా ఒంటిగా సరదాగా కబుర్లుచెప్పకుంటూ ఉండగా మనమెవరో తెలీని పైవాళ్ళు చూడగా వారి ఊహాగానాలు వాళ్ళు తీస్తారు .. అటువంటప్పుడు మీరామెతో అంత దగ్గరగా అన్నేళ్లయి ఉంటూ ఉంటె మరేమనుకుంటారు ?''

''మీకేమన్నా అభ్యంతరమా పక్కింటి వారిగా ? అలా అయితే రావడం మానేస్తాను !''

''అదుగో మళ్లా ! ఎస్కేపిజమ్ ! నేను అభ్యంతరం పెట్టినంత మాత్రాన మీ అనుబంధం తెగిపోయినట్టయినా, చంపాని వాళ్ల అన్న, బంధువులూ అన్న మాటలకి ఆ వెర్రిది ఏనాడో ఆత్మహత్య చేసుకొని ఉండును !'' లత లేచి, పుస్తకాల షెల్ఫులోంచి ఒక పుస్తకం తీసి తిరగేస్తూ అంది ...

''అంటే . ?''

''అంటే మిస్టర్ అప్పారావ్‌గారూ ! మీ




ప్రకృతి కృపవల్ల
అంగాలన్నిటికీ
వస్తుంది పుష్ప కోమలత
పోర్చుగీస్‌లో వేప పేరు మార్గో ... దేహానికి, చర్మానికి
చేసే విశేషమైన మేలుకు తిరుగులేదు. అందు ... వేప అన్న అంత ఆదరణ.
మార్గో సబ్బు ఒక్కటిలోనే అధిక భాగం వేప నూనె వుంది. శుద్ధమైన, సహజ
సిద్ధమైన మార్గో సబ్బు శరీరాన్ని పరిశుభ్రంగా నుంచి
అంగాలన్నిటి చర్మాన్ని సంరక్షిస్తుంది.
ప్రకృతికి తరలండి. మార్గోతో స్నానం చెయ్యండి.
మీరు ప్రతిసారి స్నానం చేసేక మీ శరీరమంతా
పరిశుభ్రంగా, తాజాగా, మెరుస్తూ వుంటుంది
శరీరమంతా పరిశుభ్రం
తల్లిలా చేసే సంరక్షణ
Margo
HERBAL TOILET SOAP
మార్గో—స్వచ్ఛమైన వేప నూనెతో ప్రత్యేకంగా
చర్మ సంరక్షణకై చేయబడిన సబ్బు

అనుబంధం పుస్తెల తాళికన్నా గట్టిదని చెప్పడాని కొచ్చేను — ఆ సంగతి మీరిద్దరూ ఒకరికో ఒకరు ఏనాడూ మాటాడుకున్నట్టులేదు! ఇలా మీ ఇద్దరి బతుకులూ పాడిపోతూ ఉంటే చూసి కష్టంవేసి, ఆమెకన్నా తోచకపోతే మీకన్నా తోచాలని చెప్పడాని కొచ్చేను ... ''

అప్పారావు ముఖం వికశించింది ... ''థాంక్స్! కాని ఏం చెయ్యమంటారో చెప్పండి ... ''

''చంపాని పెళ్లి చేసుకుందుకి మీరెందుకు జంకుతున్నారు ?''

''ఆ సంగతి నే చంపాకి చెపుతే మరి నా ముఖం చూడదని భయం! ఒకసారి ఆమె నన్ను కాదంటే ఏ ట్రక్కు కిందోపడి నేను చావాల!''

''ఆమె కాదంటుందని ఎందుకను కుంటున్నారు ?''

''చంపా నాకన్న...నాకన్న ఎంతో మంచిది... ఎంతో తెలివైంది...ఇంకా ఎంతో అందమైంది... అంతేకాక ... మా కులం వేరు ... ''

''అలా ఎప్పుడన్నా చంపా మీ కెప్పుడన్నా తెలిసేలా చేసిందా ? అంటే తను ఎక్కువదని ?''

''లేదే...ఎప్పుడూలేదు...నే అనుకోవడం తప్పు!''

''చూడండి అప్పారావ్‌గారూ! మీరు చంపాకి ద్రోహం చేస్తున్నారు!''

''నేనా! ద్రోహమా!''

''ఔను! మీ కామెను పెళ్లాడే ఉద్దేశం లేకపోతే రేపట్నించి మరి ఆమె ముఖం చూడకండి. పెళ్లాడే ఉద్దేశం ఉంటే ఆ సంగతి ఇవాళ ఆమెతో ఖచ్చితంగా చెప్పేయండి! ఆమె ఔనందీ సరే! కాదందీ ... మీ మనాన మీరు పొండి! ఆమె మనాన ఆమెని బతకనీండి! మీ ఆత్మ సుఖం కోసం ఒక నిజాన్ని ఎదుర్కుందుకి భయపడ్డం వల్లనష్టపోయేది ఆమె... మీరు కాదు! చంపామీద మీకు నిజంగా ప్రేముంటే ఆ పని ఇవాళ చెయ్యండి! అప్పుడు మీరంటే మాకందరికీ గౌరవం పెరుగుతుంది ... మరి శెలవా ? చంపా వచ్చే వేళయింది?'' అంటూ లత ఎలా వచ్చిందో అలా వెళ్లిపోయింది.

అప్పారావు స్థాణువులా ఉండిపోయేడు! అబ్బ! ఎంత దెబ్బకొట్టిందీ ఆడది? తను ఏం చేస్తున్నట్టు ఇన్నాళ్లూ? ఊరంతా చంపా శీలం శంకించకుండా ఉంటుందని తను ఎలా తనని తాను మోసం చేసుకుంటూ వచ్చేడు ... ? తమ ఇద్దరి మధ్యా అన్నా తమ్ముల అనుబంధం తప్ప మరేమీ ఉండదని లోకం అనుకుంటోందని అనుకోడం తనని తను మోసం చేసుకోడమేకాక, చంపాని కూడా మోసం చేసినట్టే! పాపం... ఎన్ని మాటలు పడిందో పిచ్చిది తనకోసం...ఇవాళ అడిగెయ్యాలి... కాదంటే తన మనాన తాను పోతాడు ... ఆమెనింక బాధపెట్టడు...తను నిజంగా ఇన్నాళ్లూ ఆమెనింత ఇబ్బంది పెట్టేడా? అప్పారావు ముఖం వివర్ణ మయింది ...

నడిలేకండా వచ్చిన చంపా, పరధ్యానంగా ఉన్న అతడ్ని చూసి, స్కూలు పుస్తకాలు టేబుల్‌మీద ఉంచి ... 'ఏం అప్పారావ్ అలా ఉన్నావ్ ?' అన్న ప్రశ్నతో అప్పారావు ఉలిక్కిపడ్డాడు —

''వచ్చేవా చంపా!...ఏమిటంత ఆలశ్యం...''

స్పందన

''ఎక్స్‌ట్రా క్లాసులు! పరీక్షలు దగ్గరౌతున్నాయి కదా ? కాఫీపెట్టి ఇస్తాను ఉండు ... ఎందుకలా విచారంగా ఉన్నావ్ ?''

అప్పారావు మరి ఆలస్యం చెయ్యదలచుకోలేదు... ఆలస్యం ఔతున్నకొద్దీ సమస్య మరింత గట్టిపడుతుంది తప్ప సులభం కాదు ... ''కూర్చో చంపా! నేనొకే ఒక్క ప్రశ్న వేస్తాను! దానికి సూటిగా ఒకే ఒక్క మాటలో జవాబివ్వాలి!''

చంపాకి ఇతడి ధోరణి అర్థం కాలేదు—ఎవరో ఏదో అన్నారు ... అందువల్ల చాలా బాధపడుతున్నాడు ... ''ముందు కాఫీ తాగు! మెదడు పదునౌతుంది!''

''కాఫీ తాగడం మానడం నీ జవాబుమీద ఆధారపడి ఉంటుంది!''

''ఏమిటంత ప్రమాదకరమైన ప్రశ్న!''

''నీకేమో కాని నాకు అటువంటి ప్రశ్నే!''

చంపా అతడి కెదురుగా కూర్చొని, అతడి కళ్లలోకి సూటిగా చూస్తూ అంది ... ''అడుగు!''

ఆమె అంత సూటిగా చూస్తూ ప్రశ్న వెయ్యమనేసరికి అప్పారావు నీరు కారిపోయేడు ... మాటలు తడబడ్డాయి ... ''చంపా! సంగతేమిటంటే ... ''

''అడుగు... ఏమిటా ప్రశ్న ?'' ముఖంమ్మీదకి ప్రోత్సాహకరమైన చిరునవ్వుతెచ్చుకుని అంది చంప.

''చంపా! నేనొక ప్రశ్న వేస్తాను...! నీనించి కాదు అని జవాబు రాకూడదు!''

''ఆ ప్రశ్న ఏమిటో తెలీకుండా ఎలా అప్పారావ్! కొన్నింటికి మరి కాదనాలి!''

భయపడిపోయేడు...''ఏమిటవి?నువ్వుకాదనేవి?''

''నిన్ను చూడరాదనీ... నీతో మాటాడకూడదనీ అంటే కాదంటాను!'' నవ్వింది.

హమ్మయ్య... ఊపిరి పీల్చుకొని అడిగేడు... ''చంపా!'' ఆమె చేతులు గబుక్కున అందుకున్నాడు. చంపా గతుక్కుమంది కాని చేతులు విడిపించుకో

అంకితం

ఎనమండుగురు అప్పచెల్లెళ్లలో ఆరవది మా అమ్మ — మమ్మల్ని (ముగ్గురు మగ — ముగ్గురు ఆడ) కని, పెంచి, పెద్దచేసి, విద్యాబుద్ధులు గరిపి, సంసార రథాన్ని ఒక తాటిమీద నడిపింది ఆమే — మా నాన్నగారికి చేదోడు వాదోడుగా నిలిచింది — ఈ నవల మా అమ్మ మంథా (గంటి) అప్పలనరసమ్మకు భక్తిశ్రద్ధలతో అంకితం ఇస్తున్నాను.

కృతజ్ఞతలు

ఈ నవలకు ''స్పందన'' అని పేరు పెట్టిన మిత్రుడు మహీధర రామశాస్త్రికి, ఈ నవలకు, నా మనసులో పాత్రల రూపాలని ఎలా ఊహించుకున్నానో అదే విధంగా ఎంతో నైపుణ్యం కనపరిచి బొమ్మలు వేసిన శ్రీ ''రాజేంద్ర''కి నా కృతజ్ఞతలు.

— మంథా వెంకటరమణారావు

లేదు... ''నేను నిన్ను పెళ్లి చేసుకుంటాను! కాదనకు!'' మరోలా ఎలా చెప్పడమో తెలీక అలా అతడు అన్నప్పుడు ఆ మాటల వాడితనానికి చంపా సిగ్గుపడిపోయింది... తల దించేసుకుంది... ఆమె మనస్సులో ఇన్నేళ్లబట్టి పేరుకపోయిన ఆనందం కట్టలు తెంచుకుంది... ఆ ఆనందం కన్నీటిరూపాన జలజలా రాలింది...

''ఏడవకు చంపా! నువ్వు కాదంటే ఏమీ అనుకోను! నేను నీకు తగినవాడ్ని కానని నాకు తెలుసు!కాని...ఇన్నాళ్లూ అందుకేనిన్నుఅడగలేక!...''

చంపా కన్నీటి తెరలగుండా అతడ్ని చూస్తూ అంది... ''ఎందుకడగలేదు... ఎందుకు భయపడిపోయేవ్ ?''

''అయితే... నువ్వు... నన్ను...''

''కాదనను! ఎప్పుడూ కాదనను... ఈ ప్రశ్న ఎన్నో ఏళ్లకిందట నువ్వు అడిగి ఉంటే ఇన్నేళ్ళ నేనిలా ఈ ప్రశ్న కోసం ఈ జవాబివ్వడానికి కాచుకొని ఉందునా అప్పారావ్ ?'' ఆర్ద్రంగా అతడి చేతులని తాకి అంది చంప...

అప్పారావు కళ్లలో నీళ్ళు తిరిగేయి... ''చంపా! మరి ఆలస్యం జరగదు ?'' అన్నాడు... అంటూ లేచి మొదటిసారిగా చంపాని తన చేతుల్లోకి తీసుకొని ఆమె కన్నీరు తుడుస్తూ అన్నాడు... ''ఇంక నువ్వు నా బాస్‌వి!''

* * *

అప్పారావు, చంపా పెళ్లి నిరాడంబరంగా జరిగింది ఆమె కోరికమీద! పెళ్లి కార్డులు దగ్గరి వారికి మాత్రం ఇచ్చేరు. లక్ష్మణరావు, లత, శ్రీధరమూర్తి, వల్లి పెళ్లికి వెళ్లేరు. అప్పారావు సవతితల్లి పిల్లలు, చెల్లెలు, భర్త, తమ్ముళ్లు వెళ్లేరు — చంపా, అప్పారావు వెళ్లి శ్రీనివాస్‌నీ, మీనాక్షినీ ఆహ్వానించినా వారు రాలేదు — శ్రీను చంపాని నిష్ఠూరాలాడేడు—అందువల్ల శాస్త్రోక్తంగా కన్యాదానం చెయ్యవల్సి వచ్చినప్పుడు పురోహితుడే ఆ పని చెయ్యవలసివచ్చింది — అమ్మా నాన్నా ఉంటే తన పెళ్లి చూసి సంతోషించేవారు! ఆ నమ్మకం చంపాకుంది! కాని వారు లేరు! రామం అన్నయ్యే ఉంటే పెళ్లికి వచ్చును! రామం అన్నయ్య లేడు! లిల్లీ కేబిల్ పంపింది ఆనందం వ్యక్తపరుస్తూ! వెయ్యి డాలర్లు పంపింది చంపాకి వెడ్డింగ్ గిఫ్ట్‌గా రామం జ్ఞాపకార్థం —

ప్లీడరు ప్రకాశరావుకాని వారి కుటుంబ సభ్యులుకాని పెళ్లికికాని, తరవాత ఇచ్చిన రిసెప్షన్‌కి కాని వెళ్లలేదు.

బంధువులు ఆదరించకపోవచ్చు. కులంవాళ్లు వెలివెయ్యవచ్చు. ఇన్నాళ్లూ మిత్రులమనుకున్న వారు దూరంగా తొలగిపోవచ్చు. కాని తాను మనసిచ్చిన, తనకు మనసిచ్చిన మంచి మిత్రుడు జీవిత భాగస్వామిగా మారినప్పుడు ఏ బహిష్కరణా తిరస్కృతీ బాధించదు — అప్పారావుకీ, చంపకీ దాంపత్య బంధం ఏర్పడ్డాక తదనంతరం జీవితం పూలబాటలా కనిపించింది. ఒక ఏడాది కాలం ఇది మానవలోకమా, స్వర్గవాసమా అన్నట్టు రెప్పపాటులో గడిచిపోయాక, కొద్దిగా ఊపిరి తీసుకుందుకి ఆగినపుడు పనసపండు తొనవంటి రంగుతో అంత ఆరోగ్యంగానూ ఉన్న పాపని కన్నది

చంపా — ఈ పసికూన తన ప్రేమ ఫలం — జీవంతో తొణికిసలాడుతోంది. తన బోసినోటి నవ్వుతో, అమాయకపు కదలికలతో తమ మనసులను ఆనంద మయం చేస్తుంది. ప్రేమ, అభిమానం, ఆప్యాయత కనపరచుకుంటూ, బతుకులోని ఆనందాన్ని చవిచూస్తూ కాలాన్ని అనుభవించడమే బతుక్కర్థం అనుకుంది చంపా.

తన పాపకి 'స్పందన' అని పేరుపెట్టినప్పుడు... ''అంటే ఏమిటి ?'' అని అప్పారావు వేసిన ప్రశ్నకి చంపా చిరునవ్వుతో అంది... ''మనసు యొక్క స్పందన ! జీవిత స్పందన ! స్నేహ స్పందన !''

''ఏమిటో నా కర్థం కాదు !'' అప్పారావు చిరునవ్వుతో అన్నాడు.


''మనుషుల మధ్య మమకారాలు పెంచే స్పందించే హృదయం కలిగి ఉండడమే మనిషికి ముఖ్యం... రెండు తరాలు వెళ్ళిపోయేయి ! ఈ మన పాప రాబోయే తరానికీ మనకీ స్పందన !'' అంది చంపా, పాపని ముద్దాడుతూ...

''చందన అంటే బాగుంటుందేమో ? గంధం చెక్క ఆ వాసనా గుర్తొస్తుంది ?''


''స్పందన, అంటే మన ఇద్దరి మనసూ గుర్తుకు రాదా ?''


''వస్తుంది ! సరే ! నీ ఇష్టం !'' అప్పారావు అన్నాడు పాప బుగ్గ పుణికి — చంపా మాటకి ఏనాడూ ఎదురు చెప్పలేదు... ఇప్పుడు ఎదురు చెప్పబోడు ! అంతా ఆమెదే కదా, తన మనసుతో సహా !

(అయిపోయింది) ★



ఒక్క విమల్ మాత్రమే ప్రతి ఏడాది మీకు
అసామాన్య సూటింగ్స్‌ను సమర్పిస్తుంది.
అదే వరవడిలో ఈ ఏడుకూడా
ఎన్నో కొత్త రకాలు.
అద్వితీయ వి


విమల్ వారి మరో విశిష్ట ఉత్పాదన
సఫారి స్పెషల్స్
అవసరానికి అనుగుణంగా,
హోదాకు సరితూగేలా బట్టలు
ధరించే వారి కోసం
ప్రత్యేకంగా తయారుచేయబడినవి.
మీ హోదాకు, మీ జీవిత శైలికి
ప్రతి బింబాలు, విమల్ సఫారి స్పెషల్స్
సూటింగ్స్
భారత దేశంలోని అత్యంత ఆధునికమైన
టెక్స్‌టైల్ మిల్లు వారి ఉత్పాదన


విమల్ వారి మరో విశిష్ట ఉత్పాదన
సఫారి స్పెషల్స్
అవసరానికి అనుగుణంగా,
హోదాకు సరితూగేలా బట్టలు
ధరించే వారి కోసం
ప్రత్యేకంగా తయారుచేయబడినవి.
మీ హోదాకు, మీ జీవిత శైలికి
ప్రతి బింబాలు, విమల్ సఫారి స్పెషల్స్
సూటింగ్స్
భారత దేశంలోని అత్యంత ఆధునిక మైన
టెక్స్టైల్ మిల్లు వారి ఉత్పాదన

ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

డి. ఎమ్. ఎస్. — విశాఖపట్నం.

పిల్లల పెంపకంలో మీ సలహా ఏమిటి ?

★ స్వయంగా పెంచండి — అత్తల మీద, అమ్మమ్మలమీద వదలడం కాదు. తల్లితండ్రుల ప్రేమ అర్థం చేసుకోవాలంటే పిల్లల్ని స్వయంగా పెంచాలి.

యు. యు. — ఎమ్మిగనూరు

ఇప్పుడొస్తున్న సినిమాలు యువతీ యువకులపై ఎటువంటి ప్రభావం కలుగచేస్తాయి ?

★ మన సినిమాలు ప్రభావం చూపించేపాటి బలంకలవి కాదయ్యా ఉరుకుందూ! అవి ఎక్కువ మంది మాస్తే విజయవంతం, తక్కువమంది మాస్తే ఫ్లాపు అవుతాయి. అంతే !

ఎస్. ఎన్. — నర్సారావుపేట

జీసితంలో మీరు సాధించవలసినది ఏమిటి ? స్వయంగా ఉత్తరం రాస్తే జవాబిస్తారా ?

★ సాధించవలసినది — ఏమిటో నాకే తెలియడంలేదు. ఎలా చెప్పను నస్రీన్ ? ఇక జవాబంటావా ? అదొక్కటే నా దగ్గిర లేని సుగుణం ! సారీ.

సురేంద్ర — ఆదోని

భార్య పోతే — మగవాడు నల్గురు భార్యలని తెచ్చుకోకలడు. కాని భార్యను వదిలేస్తే ఆమె జీవితం దుర్భరమే కద ?

★ అంచేత కొంపతీసి, చావకపోతే చంపేసి మళ్లీ పెళ్లి చేసుకోమంటారేమిటి ?! అంతకంటే సులువైన దారి — డైవోర్సు; ఆడదాన్ని గౌరవంగా బ్రతకనీయాలంటే — భార్య వుండగా యింకో భార్యను చేసుకోడం కాదు, దమ్ముంటే ఆమెకు విడాకులిచ్చి యింకొకతెను చేసుకోవాలి.

ఎం. ఎన్. ఆర్., ఎమ్. బి. ఆర్. — బైపల్లి

అందంలో మోసం వుందని తెలిసికూడా అందాన్నే ఎందుకు ప్రేమిస్తారు ?

★ కాటేస్తుందని తెలిసే — నాగుపాముని ఓసారి చూడాలనిపిస్తుంది. దాని బుస ఓసారి వినాలనిపిస్తుంది. ఇదీ అంతే !

'రామాయణం రంకు, భారతం బొంకు' ఎంతవరకు ?

★ ఎంతవరకైతే మనకెందుకు — నేడొస్తున్న రంకు బొంకు కథల కోకొల్లల కన్న అవి - శతాధికంగా — బాగుంటాయి చదవడానికి.

ఎస్. బి. ఎస్. — నిడదవోలు.

నల్గురాడవారు స్నేహంగా వుంటే దెబ్బలాటలు వస్తాయి అంటారు కదా, నల్గురు మగవారు స్నేహంగా వుండి యీ కాలంలో దెబ్బలాడు కుంటున్నారు. కారణం ?

★ కాల మహిమ కాదు; బైటపడుతున్నారంతే. ఆడవారిని అంటారేగాని — తమలో తాము మగవాళ్లే ఎక్కువ కీచులాడుకుంటారు.

నా స్నేహితురాలు ప్రేమించి పెళ్లిచేసుకుంది ఆరునెలలలో విడిపోయారు. అందుకే పెద్దలు చేసే పెళ్లే నయం.

★ బాధ్యతలు స్వయంగా మోయకల్గినవాళ్ళు ప్రేమించి పెళ్లి చేసుకున్నా — ఒడుదుడుకులకు తట్టుకుని నిలబడ కల్గుతారు. నవలలు చదివీ, సినిమాల్లో చూసీ ప్రేమించామనుకొంటే — ఎలా ?

బి. ఎన్. ఎస్. — కడ్తల్.

ఈ జీవితమే ఒక తంటా, వెలుగు వెంట పయినిస్తోందంట; చీకటికి భయపడుతోందంట; మీ సలహా ఏమిటంటా ?

★ చీకటికి భయపడడం కంటా, కనుమూసుకు నడవడం మెరుగంటా.

సి. ఎమ్. — కొటాల.

నేనో అమ్మాయిని ప్రేమించాను. కవిత లందించాను, తీసుకొంది. నన్ను ప్రేమిస్తున్నావా అంటే ఏమీ చెప్పదు. నా కవిత లిచ్చెయి అంటే - యివ్వదు. నాకు జీవితం మీద విరక్తి పుడుతోంది?

★ తెలివైన పిల్ల. ఆ కవిత లెవరివో ఆరా తీస్తోందేమో కాస్త గమనించు మధూ; ఈ మధ్య అందరూ అందరివీ కాపీ కొట్టడమేనని వింటూ వున్నాను. అయినా నీ కవిత్వముంది; నీకు విరహం బాధపెట్టదు — నీ బాధ మమ్మల్ని చంపుతుంది కాబోలు !



'ప్రేమాభిషేకం'లో ఒక దృశ్యం

సంసారం — సంతానంలో మంచిపిల్ల మెడలో టోకన్ !

హడావిడిగా వచ్చిన ప్రొడ్యూసర్ - కమ్ - డైరెక్టర్ సన్యాసిరావు (స్వర్గీయ కె. వి. చలం)ను చూసి మేనమామ విశ్వనాథం "ఏమిట్రా ! ఏమిటి నీ పని ?" అన్నారు.

"ఏమీలేదు, మామా ! హీరో హీరోయిన్లతో పిక్చర్లు తీసి జీరో అయిపోతిని. ఇప్పుడు దాం 'ఎద్దు దూడ వేసింది' అని కొత్త పిక్చర్ ప్లాన్ చేస్తిని. టైటిల్ ఎట్లా ఉంది, మామా ?"

"ఎద్దు దూడ వేయటం ఏమిట్రా నీ తలకాయ్ ?" విశ్వనాథం (ప్రభాకరరెడ్డి) బుర్ర గోక్కున్నారు.

"అదే మామా, సస్పెన్స్ ! ఒక ఎద్దు, ఒక ఆవు, ఒక దూడ — బ్రహ్మాండంగా ట్రైనింగ్ ఇచ్చి బొంబేలో ఉన్నాయి. అవి డ్యూయెట్ పాడును. ఫైట్ చేయును. లవ్ చేయును. లక్షరూపాయలు అడ్వాన్స్ ఇచ్చి, అగ్రిమెంట్ చేసి తోలుకు రావాల."

"ఒరే, రావూ ! మీ అక్కయ్య నిన్నూ, నీ ఆస్తినీ నా చేతుల్లో పెట్టి, ఒక ఇంటివాడ్ని చెయ్యమంది. నువ్వేమో లక్ష అరలక్ష అని కరగదీస్తున్నావు. ఇది చివరిసారి. ఇక నీ పెళ్ళివరకు వచ్చినా ఇవ్వను."

"నేనేం చేస్తును, మామా, పిల్లదా దొరకలేదే ! తెలుగుపిల్ల నడిగితే, నువ్వు తమిళవాడివి — పో అంటుంది. తమిళపిల్ల నడిగితే, నువ్వు తెలుగువాడివి — వద్దంటుంది. నేనెట్లాదా చచ్చేది ? ఈ పిక్చర్ రిలీజ్‌కి గుజరాత్‌కిదా పోతును. అక్కడ మంచిపిల్లను చూసి మెడలో టోకన్ వేస్తును."

వి. మధుసూదనరావు దర్శకత్వంలో కొత్తపల్లి, రమేష్‌బాబు, కొల్లి ఆంజనేయులు నిర్మించిన నీలిమా ప్రొడక్షన్స్ "సంసారం - సంతానం" చిత్రంలో శోభన్‌బాబు, జయసుధ, సీమ, రమాప్రభ, గిరిజ, అన్నపూర్ణ నటించారు. సమర్పణ : వి. బి. జి. తిలక్.

జానకమ్మగారి బ్బాయి

"ఫిబ్రవరిలో పాటలు రికార్డు చేస్తున్నాం. మార్చిలో షూటింగ్ ఉంటుంది," అన్నారు దగ్గుపాటి భాస్కరరావు. ఈయన రాజాచంద్ర దర్శకత్వంలో నిర్మించే అనంతలక్ష్మి క్రియేషన్స్ వారి పై చిత్రంలో మురళీమోహన్, సరిత, జానకి ప్రధాన నటవర్గం. సత్యానంద్ రచన, సత్యం సంగీతం, వెంకట్ ఛాయ, శ్రీనివాస్ ప్రొడక్షన్ నిర్వహిస్తారు.

దేవుళ్ళారా మీ పేరేమిటి ?

ప్రథమ బహుమతి పొంది, కన్నడ — హిందీ భాషలలోకి సైతం అనువదించబడిన శ్రీకాంత్ నవల ఆయన సంభాషణలతోనే తెరకెక్కబోతోంది. "వెనుకబాటు తనంతో మూలపడ్డ రెండు మూడు కుగ్రామాల దారుణ జీవనం ఈ నవల. రంగస్థలం. భూస్వామ్యం పరమ రాక్షసంగా నిలిచి నీలుగుతున్న మెట్ట తాలూకాల్లో-బూజుపట్టి బొమ్మలుగానో, రాళ్ళుగానో, అవసర నైవేద్యాలు మాత్రమే దక్కించుకుని పట్టి మూగజీవాలుగానే ఉన్న దేవుడి మాన్యాలకే ఎసరుపెట్టే పెద్దలు బారువాగద్దలై, నోరూ వాయీ లేని సన్నజనం మీద నోటితో, క్రరతో, ఇంకాపోతే డబ్బుతో కోర్టు, పోలీసు, జైలు — వగైరా పరికరాలతో తమ యమరాజ్యం అమలు జరుపుకుంటూంటే — ఆస్తులకూ, అభిమానాలకూ, శీలాలకూ, సౌఖ్యాలకూ రక్షణేలేని ఈ వికృత సమాజ జీవితాన్ని సజీవంగా చిత్రించిన ఈ నవల తెర రూపానికి అనువైన చిన్న చిన్న మార్పులు చేశాం," అన్నారు డైరెక్టర్ కె. ఎస్. రామిరెడ్డి. తాతినేని చలపతిరావు సంగీతం, ఉదయరాజ్ ఛాయాగ్రహణంతో పి. రాజేశ్వరరావు, కె. రామమూర్తి నిర్మాతలు.

నాగార్జునా ప్రొడక్షన్స్ ద్వితీయ చిత్రం

"గోపాలరావుగారి అమ్మాయి" అనంతరం పై సంస్థ నిర్మించే కొత్త చిత్రం షూటింగ్ మార్చి 12న ప్రారంభమవుతుందన్నారు కె. వాసు. ఈయన దర్శకత్వంలో ఎ. సారధి నిర్మాతగా కె.సి. శేఖర్‌బాబు సమర్పించే ఈ చిత్రంలో చంద్రమోహన్ సరసన నూతన నాయిక మేనక నటిస్తుంది. సారధి, సాక్షి రంగారావుతోపాటు ఈ చిత్ర సంగీత దర్శకుడు చక్రవర్తి కూడా ఒక హాస్య భూమికను నిర్వహిస్తారు. సత్యానంద్, గోపాలరెడ్డి, బి. ఎస్. కృష్ణ, నాయిని మహేశ్వరరావు ప్రభృత సాంకేతిక బృందం.




'అద్దాలమేడ'లో మురళీమోహన్, దాసరి

"హైపో" సీసా ఏమైంది?

"కాలం మారింది" చిత్రం నుంచి "కాళి" చిత్రం వరకు దాదాపు 55 చిత్రాలకు పనిచేసిన ఛాయాగ్రాహకుడు అశోక్‌కుమార్‌కు అసిస్టెంట్లుగా ఇద్దరు యువతులు పని చేస్తున్నారు. కమలహాసన్ అన్నకూతురు సుహాసిని, దర్శక నిర్మాత స్వర్గీయ బి. ఆర్. పంతులు కూతురు విజయలక్ష్మి. [ఈ కెమెరావుమన్ లిద్దరూ ఉత్తరోత్తరా స్వతంత్రంగా కలర్‌లో తీసే చిత్రాలను 'ఉమన్ వుమన్ కలర్' అందామా ?]. అశోక్‌కుమార్ స్వస్థలం అలహాబాద్. అక్కడే బి. యె., పట్టా పుచ్చుకున్నాడు. తర్వాత మద్రాను అడయారులోని ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఛాయాగ్రహణంలో డిప్లొమా పొందాడు. ఈయన తండ్రి కేదార్ శాస్త్రి 1973లో 'నెహ్రూ అవార్డు' (పదివేల రూపాయలు) పొందిన సుప్రసిద్ధ హిందీ కవి.

మాటల మధ్యలో సుహాసిని ఒక ఉదంతం చెప్పింది. "మా చిన్నాన్నకు పెళ్ళయిన పక్షం రోజుల కనుకుంటా — ఆయనా, వాణీ పిన్నీ ఒకరోజు షికారుకు వెళ్ళి, ఆపసోపాలు పడుతూ ఇంటికి తిరిగొచ్చారు. పిన్ని తిన్నగా ఫ్రిజ్ దగ్గరికెళ్ళి, ఒక బాటిల్ అందుకొని, గడగడ తాగేయడం చూసి, నా గుండె తారెత్తిపోయింది. నెగెటివ్‌ల డెవలపింగ్‌ల కోసం నేనా బాటిల్లో 'హైపో' ద్రావకం పోసినట్లు జ్ఞాపకమని నేను చెప్పేసరికి అందరూ గాభరా పడిపోయారు. కాని, వెంటనే ఆమెను పరీక్షించిన డాక్టరు 'అలాంటి సూచనలేవీ లేవే! ఆమె నీళ్ళే పుచ్చుకొని ఉండాలి,' అన్నారు. అప్పటికిగాని నా గుండె కుదుటపడలేదు. మరి, నేనా ఫ్రిజ్‌లో ఉంచిన హైపో సీసా ఏమైనట్లు ? నాకిప్పటికీ పాలుపోవడంలేదు," అని నవ్వి సుహాసిని, "నాకు పనుందండి. వెళ్తాను," అంటూ కెమెరా దగ్గరికి పరుగుతీసింది.

'కలియుగ రాముడు'లో ఎన్.టి.ఆర్., కుమారి రతి





'దారితప్పిన మనిషి'లో రూప, నరసింహరాజు

ఓ అమ్మ కథలో బతికి ఉన్న మనిషికి తద్దినం !

రాజావరప్రసాదరావు (నూతన్‌ప్రసాద్) పట్టు బట్టలు కట్టుకున్నాడు. అన్నం పళ్ళెం చేతపట్టుకుని మెట్లు దిగుతూ, కోట అంతర్భాగంలోని ఓ చీకటి గదిలోకి ప్రవేశించాడు. ఆ చీకటి గదిలో చిరు దివ్వెలా ఆరని ఆశను కళ్ళల్లో వెలిగించుకున్నట్లు సౌభాగ్యం (శారద) ఉంది. ఆమె "అదేమిటండీ మీరు తెచ్చారు భోజనం ? ఓ ... ఈవేళ కదూ నా తద్దినం ?" అంది. ఆ మాటకి ఆమెకే నవ్వొచ్చింది. బతికున్న తనకు ఏటా తద్దినం పెట్టి— ఆ రోజున స్వయంగా మూడు ముద్దలు పెట్టు కొస్తున్న తాళి కట్టిన భర్తకేసి నిర్వచనం లేని చూపు చూసింది. "అన్నదానం, వస్త్రదానం — అన్నీ బాగా జరిగాయా ?" అని అడిగింది.

"బాగానే జరిగాయి. నువ్వు చచ్చినట్టు జనాన్ని నమ్మించటానికి ఏటా పదివేలు ఖర్చు పెడుతున్నాను." ఇంటావిడకి జమాఖర్చులు వివరిస్తున్నట్లు చెప్పాడు రాజా.

"అయితే ఏం లెండి. అంతమందికి అన్నదానం చేసినందుకు మీకు ఆకాశమంత పుణ్యం వస్తుంది. ఆ పుణ్యం వల్లే నా పునస్సీతసం నిలబడుతూ ఉంది."

పుణ్యం వల్ల ఆమె బతుకుతోందా, తనను బతికిస్తోందా అని అనుమానం వచ్చింది రాజాకు. పాతికేళ్ళుగా తను పంపుతున్న మూడు ముద్దలు మాత్రమే తింటున్న సౌభాగ్యం వన్నె తగ్గకుండా, చిరునవ్వు చెదరకుండా కనబడడం విచిత్రమేమరి. "నీకు దొంగ దారిన దొంగ మేతేమైనా అందు తోందా ?" అని అడక్కుండా ఉండలేకపోయాడు.

"అది నా ఆత్మస్థైర్యం," అంది సౌభాగ్యం— మరో పాతికేళ్ళకీ భర్త మనసు మారకపోయినా అలాగే ఉండగలనని ధ్వనింపచేస్తూ. "బాధలు పెడుతున్నారు కాని, నా ప్రాణాలు తియ్యలేక పోతున్నారు. అసలు తిండే పెట్టలేకుండా చంపలేక పోతున్నారు. అంటే — నా మీద రవ్వంత ప్రేమ మీ అంతరాంతరాలల్లో ఎక్కడో ఉందన్నమాట ?"

రాజాకు ఆగ్రహం కలిగింది. "నీ మీద ప్రేమా ? ఈ జన్మలోనే కాదు; ఏడేడు జన్మల దాకా నీ మీద అసహ్యమే ఉంటుంది నాకు. ఏడేడు జన్మల్లోనూ నీకు మూడు ముద్దలే పంపుతూ ఉంటాను."

సౌభాగ్యం నవ్వింది. ఆ నవ్వులో ఈసారి ఆశ చిగురించింది. "అంటే — ఏడేడు జన్మల్లోనూ మీరు నాకు భర్తగానే పుడతారన్నమాట ? చూశారా నేనంటే మీ కెంత ప్రేమ ఉందో ! అప్పటిదాకా ఎందుకండీ ? ఈ జన్మలోనే నన్ను మీ భార్యగా ఆదరిస్తారు. లాలిస్తారు. అదేనండీ నా ఆత్మ స్థైర్యం."

"అయితే, ఇవాల్టి నుంచి నీకీ మూడు ముద్దలు కూడా పెట్టను," అంటూ తెచ్చిన పళ్ళేన్ని వెంటనే పట్టుకెళ్ళిపోయాడు రాజా.

సౌభాగ్యం బరువుగా నిశ్వాస వదిలింది.

నూతన్‌ప్రసాద్ ద్విపాత్రాభినయం చేసిన పవన్ ఇంటర్నేషనల్ వారి "ఓ అమ్మ కథ" చిత్రానికి వసంతసేన్ దర్శకుడు. వి. జోషి, సి. తమ్మారెడ్డి, ఎస్. ఆర్. వేజెళ్ళ నిర్మాతలు.

అల్లుళ్ళొస్తున్నారు జాగ్రత్త !

"హాస్య రస ప్రధాన చిత్రం," అన్నారు కె. వాసు. ఈయన దర్శకత్వంలో కిలారు బాబూరావు నిర్మించే బి. ఆర్. ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో చంద్రమోహన్, సులక్షణ, చిరంజీవి, గీత, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, మాన్సి ఆదిగాగల వారుంటారు. సత్యానంద్, మహదేవన్, సి. బాబూరావు, పి. సురేష్, కృష్ణ, బి.ఎన్. కృష్ణ ప్రభృతి సాంకేతికవర్గంతో పి. వి. సుబ్బారావు సమర్పిస్తారు.



'రామలక్ష్మణులు'లో జగ్గయ్య


'జేగంటలు'లో రామ్‌జీ, అరుణ




దాసరి నారాయణరావు
శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పించు
అన్నపూర్ణా స్టూడియోస్
ప్రేమాభిషేకం
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాతలు: వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని
అన్నపూర్ణ



మా పేరు రాజా వరప్రసాద్ రావు!
ఊరంతటికి మేమంటే భయం, భక్తి.
మా మాటకు ఎదురు లేదు.
మా చేతకు తిరుగు లేదు.
కార్తీక దీపంలాంటి సౌభాగ్యాన్ని చూసి
మోజు పడ్డాం! పేద పిల్లను
పెళ్ళి చేసుకోవటానికి మా రాజ
సాంప్రదాయం అంగీకరించదు.
కాబట్టి, ఉంచుకోవాలనుకున్నాం!
ఉండమన్నాం!



కొండంత దేవుడు కోరి
వరించాడని సంబరపడ్డాను.
ఏ జన్మలోనో చేసిన పుణ్యం వల్ల
కలిగిన అదృష్టాన్ని ఏడేడు జన్మలకీ
నిలుపుకోవాలనుకున్నాను.
తాళి కట్టిన దైవానికి నేను దూరం కాకూడదని
నా బిడ్డను మా అక్క జానకికి అప్పగించాను.
వాడు పెరిగి పెద్దవాడై అచ్చం
ఆయన రూపంతో..... కనబడి
నప్పటి ఆనందం,
బారసాల చేసి పేరు పెట్టాల్సిన బిడ్డని
'నీ పేరేవిట్రా' అని అడగాల్సివచ్చినప్పటి
దు:ఖం, నా జీవితంలో వెలుగునీడలు.



హలో! ప్రిన్సిపాల్ గారు
ఇప్పుడు రాత్రి 8 అయింది.
మా అమ్మాయి ఇంకా ఇంటికి
రాలేదు. ఈ రోజుల్లో ఎక్కడ
చూసినా మానభంగాలే
దొన్నెవడున్నా 'రేప్' చేస్తే
రేపు దాని బతుకేం కాను..?



ఓ నా నూతన్! రావా నూతన్!
పాడుపుకథ విప్పేలోగా
కనుమరుగయ్యావా
ఓ నా నూతన్!... నూతన్!





సౌభాగ్యం నా సొంత చెల్లెలు
కాకపోయినా అంతకన్నా ఎక్కువగానే
ప్రేమించాను, పెంచాను.
రాజా వరప్రసాదరావు నా చెల్లెల్ని
కించపరిస్తే, పదిమందిలో
అవమానించి కసి తీర్చుకున్నాను.
కాని ఆయన మనసు మారిందని
తెలిసినప్పుడు నేను స్వయంగా
సౌభాగ్యాన్నిచ్చి పెళ్లి చేశాను. సౌభాగ్యానికి
పుట్టిన బిడ్డను పెంచవలసి వచ్చినప్పుడు,
పెళ్ళి కాని నా బతుకు ఎగతాళి పాలు
కాకుండా నా మెడలో నేనే తాళి కట్టుకున్నాను.
నూతన్‌ప్రసాద్‌ని పెంచి, చదివించి
సౌభాగ్యానికిచ్చిన మాట నిలబెట్టుకున్నాను.
కాని తలిదండ్రుల్ని చూడాలన్న వాడి
కోరికను కాదనలేక పోయాను,
వాడి ఆవేశాన్ని ఆపలేక పోయాను.

నేనే నూతన్‌ప్రసాద్‌ని!
బి.కాం., పాసయి నాటొక్క జిల్లాల
నిరుద్యోగినయినా బాధపడలేదు.
కాని జన్మనిచ్చిన తలిదండ్రుల్ని
కలిసి చూసుకోలేని దురదృష్టానికి
తపించి పోయాను.
నాకు మా నాన్న రాజా వరప్రసాదరావు
పోలికలొచ్చాయి గాని ఆయన బుద్ధులు
మాత్రం రాలేదు. నా తల్లి జీవితం
విధిరాసిన విస్తరి కారాదని భావించి
'నరాల నాగప్ప'గా, 'నకిలీ డాక్టరు'గా
అవతారాలెత్తాను. అమ్మమీద మోజుపడి
మా నాయనగారు చాలా నాటకాలు
ఆడారట! మనం మాత్రం తక్కువా?
ఆయన కన్నా గొప్పయాక్టర్ని!
నాటొక్క జిల్లాల......... అదే మరి!

ప్రథమంగా **నూతన్‌ప్రసాద్**

ఎమ్మీయల్ సమర్పించు

పవన్ ఇంటర్నేషనల్

ఓ అమ్మకథ

నవయుగ

స్క్రీన్‌ప్లే దర్శకత్వం **వసంత్‌సేన్**

నిర్మాతలు: వి.జోషి. సి.తిమ్మారెడ్డి. ఎస్.ఆర్.వేజెళ్ళ



'సంధ్యారాగం'లో ప్రభ

టాక్సీ డ్రయివర్ లో ఘరానా మనిషి

భాస్కరరావు (రావు గోపాలరావు) మేడ దిగి వచ్చేసరికి హాలులో చందాల కోసం కొందరు పెద్ద మనుషులు కూర్చొని ఉన్నారు. వారిలో ఒకాయన "మేం వరదబాధితుల సహాయార్థం చందాలు పోగుచేసి, వారిని ఆదుకోడానికి ఓ కమిటీగా ఏర్పడ్డాముండి. మీరూ కాస్త ఘనంగా సహకరిస్తే ..." అంటూ విన్నవించుకున్నాడు.

"నేను చందాలివ్వకూడదని ఆ దేవుడిమీద ఒట్టేసుకున్నానండి. ఎంచేతంటే — రేపు గాలి బాధితులు, ఎల్లుండి ఎండబాధితులు, ఆ తరువాత చలి బాధితులు ... ఇలా వీటికో అంతుండదండి. మరి — మీరు సెలవు తీసుకోవచ్చు." భాస్కరరావు జవాబు.

మరో వ్యక్తి "మేం ఒక అనాథ శరణాలయం స్థాపించి, అనాథల్ని ఉద్ధరించాలనుకుంటున్నామండి. మా ప్రయత్నాన్ని ప్రోత్సహించాలండి," అన్నాడు.

"తప్పకుండానూ. నా దగ్గరో ఇద్దరు అనాథలుంటే — మీ ఆశ్రమానికే పంపించి ప్రోత్సహించే వాడ్ని. కాని, అలాంటి వాళ్ళెవరూ లేరే! ఉద్ధరిస్తామంటారు — చూడండి. అసలీ దేశంలోని అనాథల్ని ఆదుకోవాల్సిన డ్యూటీ మీదీ వాదీ కాదండి; ఆ భగవంతుడే వాళ్ళను ఆదుకోవాలి. ఎంచేతంటే — ఆ భగవంతుడికి కూడా తల్లీ తండ్రీ లేరుకాబట్టి — ఆ కేటగిరీ మనుషుల్ని అతగాడే చూస్కోవాలి. మధ్యలో మనం ఇంటర్‌ఫియర్ అయిపోవడం మంచిది కాదు," అన్నాడు భాస్కరరావు.

"అయితే, మీరేం సహాయం చెయ్యలేరా ?"

"వాళ్ళ గురించి ప్రతిరోజూ పొద్దుటే ప్రార్థనలు చేస్తున్నాను కదా ?"

"మీ ప్రార్థనలు మిమ్మల్ని స్వర్గానికి తీసుకువెళ్తాయి. కాని, మీ దానధర్మాలు మిమ్మల్ని దేవుడి సమక్షంలో నిలబెడతాయి."

"నేను స్వర్గం వరకూ వెళ్ళిపోగలనని మీరే గారంటీ ఇస్తున్నారు కదా? ఆ తర్వాత అక్కడ్నుంచి దేవుడి దగ్గరికి ఎలా వెళ్ళడమన్న సంగతి ఆయనా, నేనూ చూసుకుంటాం. ఇంక మీరు వెళ్ళొచ్చు," అని భాస్కరరావు చెప్పేసరికి వచ్చిన వాళ్ళందరూ తెల్లబోయి, నిష్క్రమించార.

కృష్ణంరాజు హీరోగా ఎస్. పి. చిట్టిబాబు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జి. ఆర్. కె. రాజు నిర్మించిన శ్రీవిశ్వచిత్ర సినీ ఎంటర్‌ప్రైసెస్ "టాక్సీ డ్రయివర్" చిత్రంలో మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, సారథి, హేమసుందర్, శ్రీరాజ్, జయప్రద, జయ, సువర్ణ, పండరీబాయి, అత్తిలి లక్ష్మి, జయవాణి ఇతర పాత్రధారులు.

'తిరుగులేని మనిషి'లో ఒక దృశ్యం



శ్రీ లక్ష్మీ శ్రీనివాసా ఫిలిమ్స్

"ఫిబ్రవరిలో సాంగ్స్ రికార్డింగ్, మార్చిలో షూటింగ్ ప్రారంభమవుతుంది," అన్నారు కట్టా సుబ్బారావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో విజయవాడ వాస్తవ్యుడు ఎస్. కె. రాజా నిర్మించే చిత్రంలో చంద్రమోహన్ సరసన చేతన నటిస్తుంది. అనుపమ మరో నాయిక. కాంతారావు, గిరిబాబు, రాళ్ళపల్లి, అత్తిలి లక్ష్మి, పండరీబాయి తక్కిన తారాగణం. సత్యానంద్, సత్యం, వేటూరి, రంగా వగైరా సాంకేతిక బృందంతో శ్రీనివాస్ సమర్పిస్తారు.

సత్యజ్యోతి పిక్చర్స్

"ఫిబ్రవరి 21న షూటింగ్ మొదలవుతుంది," అన్నారు జి. సి. శేఖర్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో అమరా రాఎ.సుబ్బారావు నిర్మించే చిత్రంలో చిరంజీవి, కవిత, శ్రీలక్ష్మి, నాగభూషణం, గిరిబాబు, అంజలీదేవి పాత్రధారులు. భమిడిపాటి రాధాకృష్ణ కథ, మాటలు రాశారు. ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, వేటూరి గీతాలకు సత్యం బాణీలు కూర్చారు. జనవరి 30న తొలి గీతం ధ్వనిముద్రిక చేయబడింది. "చివరి షెడ్యూల్ మే 15 నుంచి 25 వరకు హైదరాబాద్‌లో జరుగుతుంది," అన్నారు నిర్మాత.

యువచిత్ర కంబైన్స్

"జూలైలో ప్రారంభించి, సెప్టెంబర్‌కు పూర్తి చేస్తాం," అన్నారు కె. మురారి. ఈయన కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో నిర్మించే చిత్రంలో సంగీత సాహిత్యాలను మహదేవన్, వేటూరి అందజేస్తారు. సమర్పణ: కె. నరసింహంనాయుడు.

'అగ్నిపూలు'లో జయసుధ





'గురుశిష్యులు'లో ఒక దృశ్యం


శ్యామ్‌ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

"మా మురళీమోహన్ లేకుండా మేం పిక్చర్ తీస్తామా?" అన్నారు విజయబాపినీడు. ఈయన నేతృత్వంలో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మించే చిత్రం షూటింగ్ మార్చిలో ప్రారంభమవుతుంది. జంధ్యాల సంభాషణలు, గోపాల్‌రెడ్డి ఛాయ, కె. సత్యం కూర్పుతో జి. రామమోహనరావు దర్శకుడు.

"అమావాస్య చంద్రుడు" చిత్రం షూటింగ్ ... "నేను ఒకే ఒక టేలెంటెడ్ హీరోయిన్ పక్కన హీరోగా నటించలేను. ఆమె ఎవరో తెలుసా?" అని కమలహాసన్ అంటూండగానే సుహాసిని కాంతి పరిమితి పరిశీలించడానికి వచ్చింది. "ఈమే ఆ హీరోయిన్," అన్నాడు కమలహాసన్. సుహాసిని నటిగా "కొత్త జీవితాలు" చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకూ పరిచితురాలే. "మళ్ళీ మీటర్ చేతబట్టారేమిటి?" అన్నాను. "ఇటుపైన ఆక్టింగ్ మానేద్దామనుకుంటున్నాను. టెక్నీషియన్‌గానే ఉండాలని ఉంది. ఈ 'అమావాస్య చంద్రుడు' చిత్రానికి కూడా అసిస్టెంట్‌గా పని చేస్తున్నాను" అందామె. "త్వరలోనే ఇండిపెండెంట్‌గా కెమెరా క్రేన్క్ చేస్తుంది," అన్నాడు కమల్ నవ్వుతూ.



పొదుపు మరియు రక్షకకు –
స్టేన్స్ టైర్ రిట్రెడ్
చిరకాల మన్నిక, దారి బిగువు ఆకర్షణీయమయిన
రూపు, తక్కువ వ్యయములో అందచేయుచున్నారు —స్టేన్స్ టైర్ రిట్రెడ్
స్టేన్స్ టైర్
అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
ట్రిచీ రోడ్, కొయమత్తూరు-641 018
ఫ్యాక్టరీలు కొయమత్తూరు, కొట్టాయం, విజయవాడ, ట్రిచీ,
కాలికట్, మంగళూరు, వెల్లూరు, హైదరాబాద్, సేలం,
ఎర్నాకుళం, టుటికోరిన్, త్రిచూర్, మదురై, బెంగళూరు,
బళ్ళారి మరియు కాకినాడ
MAC/ST/002/T



ఫాలాక్షుని డైరీ

తాడి తన్నువాడి తల తన్నువాడు !

ప్రపంచంలో కల్లా పొడుగైన మనుష్యులలో కల్లా పొడుగయిన మనిషి పాకిస్తాన్‌లో వున్నాడట. 26 ఏళ్ల ఆ మహమ్మద్ ఆలం అనే అతను ఎనిమిది అడుగుల ఏడంగుళాలు పొడవుట. అతనో మసీదులో పని చేస్తున్నాడట, నెలకో నాలుగొందల రూపాయల జీతంతో. పాకిస్తాన్ ప్రెసిడెంట్ జియా వుల్ హక్ ఆ మసీదుకు వో సారి వెళ్ళి అతన్ని చూసి ఆశ్చర్యపడి, లంచుగ్గానో వగైరా వేలు పారితోషికమిచ్చి అతని జీతాన్ని అయిదొందల లకు పెంచారట. ఎప్పే, ఏం చాలుతుంది సార్ ! అయిదడుగులకే అయిదొందలు చాల్టం లేదు కదా! అడుక్కు వండైనా వుండద్దా.

అమానుషానికి గురైన అబల !

కేరళకు చెందిన 56 ఏళ్ల చెల్లప్ప తనవూరిలో కూతుర్ని సుమిత్రను తీసుకుని నాగర్‌కోయిల్‌లో ఉన్న తన పెద్ద కూతురు శకుంతల ఇంటికి వెళ్లాడట. రాత్రి నిద్రపోతుండగా వో పదిహేనుమంది ఆ ఇంటిలో ప్రవేశించి సుమిత్రను ఎత్తుకు పోబోయేసరికి చెల్లప్ప, శకుంతల అడ్డొచ్చారట. వారు కత్తులు తీసి ప్రాణాల మీద ఆశవుంటే తప్పుకోండి అని హెచ్చరించి ఆమెను ఎత్తుకుపోయారట. మర్నాడు ఆమె శవం వో బావిలో తేలిందట. ఆమెను ఆ పదిహేనుమందీ చెరచి తమ కామం తీర్చుకున్నారట. ప్రాణాలు పోయాక ఆమెను బావిలో విసిరేశారట.

మగువల జోలికిపోని దుండగులు !

తిరుపతినుంచి కర్నూలు వెళ్తున్న ప్రయాణీకుల బస్సును చాగలమర్రి ప్రాంతంలో కొందరు దుండగులు ఆపి బస్సున బస్సులో ప్రవేశించి ప్రయాణీకుల చేతి వాచీలు, పర్సులు, వుంగరాలు వగైరాలూ టక్కున వసూలు చేశారట. అయితే యీ పుణ్యపురుషులు బస్సులోని ఆడవారి జోలికి పోలేదట. కేవలం మగవాళ్ళనే దోచుకు పోయారట ఇంతకీ ఆ దుండగులు మగవారేనా ! లేక....

అప్పులకై పెళ్లాం 'తాకట్టు !'

లండనులో ఉద్యోగంసద్యోగం లేని వో 21 ఏళ్ల పారియాట్ బర్ట్ అనే అతడు తన భార్య శీలాన్ని వ్యాపారంగా పెట్టి తాను చేసుకున్న అప్పులన్నీ తీర్చేసి అంతతో కథ ఆగక, ధనవంతుడు కూడా అయ్యాడట. ఈ కేసు విచారించిన నీతిపతి అతనికి రెండు సంవత్సరాలు శిక్ష విధించాడట.

బీడీ కాల్చిన నేరానికి.. !

సేలం జిల్లాకు చెందిన సూళగిరిలో వో మాజీ ఎం. ఎల్. ఏ. చిన్న మునుస్వామి గారు తన మేనల్లుడు ప్రకాశం తన ఎదురుగానే ధైర్యంగా బీడీ కాల్చడాన్ని చూసి, ఆవేశపడి శక్తివంచన లేకుండా చావబాదాడట. ఈ క్రియలో ఆయనకు ఆయన ధర్మపత్ని సుశీల కూడా యథాశక్తి తోడ్పడిందట. ఆయన ప్రాపు కోరే మరో అయిదారుగురు కూడా పాల్గొన్నారట. ఫలితంగా ఆ ప్రకాశం రక్తం కక్కుకుని, ఆ పాడుగులో విలవిలా తన్నుకుని చనిపోయాడట. ప్రకాశానికి జనవరి మొదటి వారంలో పెళ్ళి కాయిందట కూడాను పాపం!

ఏమార్చిన మధ్యవర్తి !

నైజీరియాకు చెందిన వో నీగ్రో జంట అమెరికాలో పిల్లల కోసం వో బ్రోకరుమహాశయుణ్ణి ఆశ్రయిస్తే అతడు అదిగో, ఇదిగో అని మూడేళ్లు వెళ్ళబుచ్చి, మీరు నీగ్రోలయినందున ఎవరూ మీకు పిల్లల్నివ్వరు అన్నాడట. దాంతో ఆ నీగ్రో ద్వయానికి కోపం వచ్చి యీ విషయం కోర్టుకు విన్నవించి తామీ మూడేళ్లు ఆ బ్రోకరు వల్ల దాంపత్య సౌఖ్యం అనుభవించకుండా లేదని కూడా ప్రకటించారట. కేసు విచారించిన నీతిపతి ఆ దంపతులను ఏమార్చి ఆశ చూపి, మూడేళ్లు నానా పాట్లు పెట్టి, వారి దాంపత్య జీవితానికి అంతరాయం కలిగించిన నేరానికిగాను ఆ బ్రోకరు గారికి లక్షా నలభయి ఒక్క వేల డాలర్లు అపరాధం విధించారట. ఇలాంటికేసు మనకుదొరికినా బావుణ్ణు దాంపత్య సుఖంకన్నా లక్షనలభయివేల డాలర్లే మిన్న— య్యా!

కత్తిపీటతో తీరిన తగాదా !

పదేళ్ల క్రితం పెళ్లి చేసుకుని ముగ్గురు పిల్లల తండ్రయిన 32 ఏళ్ల గోపాల్, తన భార్య 27 ఏళ్ల లక్ష్మిని పిల్లలను తన సొంత వూరు మెనసి అనే వూరులో వదలి వుద్యోగం కోసం వెతుక్కుంటూ అరకారు వచ్చి అక్కడి ఫ్రెండు గువహాటిలో చేరి 23 ఏళ్ల సెల్వి అనే వో అమ్మాయిని ప్రేమించి, ఆమెతో వేరే కాపురం వుంటున్నాడట, విజంభార్య పిల్లల గొడవ లేక. ఇదిగో వస్తాడదిగో వస్తాడని చూసి విసిగిన లక్ష్మి అరకారొచ్చి అసలు విషయం గ్రహించి సెల్వి ఇంటికి వెళ్లి తన కథంతా చెప్పి బతిమాలితే సెల్వి నసేమిరా అని బిగిసిందట. దాంతో ఆగ్రహం వచ్చిన లక్ష్మి అక్కడ చేతికందిన కత్తిపీట తీసుకుని ఆ సెల్విని గబగబ వో తొమ్మిది పోట్లు పొడిచి చంపేసిందట.


పంజరంపాలైన మరుగుజ్జు ఖైదీ !

అలెగ్జాండ్రియాకు చెందిన ఎలిపస్ అనే ఒకతను ఒక నేరంలో పట్టుబడి జైలు పాలైతే ఆ జైలు అధికారులు అతన్ని వో చిలుక పంజరం వంటి పంజరంలో బంధించారట. మామూలు జైల్లో పెడితే యీ ఎలిపస్ పారిపోవచ్చునని, కటకటాల మధ్య నుంచి జారి వెళ్లిపోవచ్చునని, వారభిప్రాయ పడ్డారట. ఈ ఎలిపస్ కేవలం 17 అంగుళాల ఎత్తేనట. అనగా సుమారు ఒకటిన్నర అడుగుల పెర్సనాలిటీ అన్నమాట.

పరిహారం విలువ !

ఇంగ్లండుకు చెందిన 'మిడిల్ సెక్స్' అనే నగరంలో 15 ఏళ్ల పెరీ అనే అమ్మాయిని వో కారు గుద్దిందట. దాంతో ఆమె గొంతు పోయిందట. అంతే గాక ఆమె ఏడుస్తే ఎడమ కంట్లోంచి కన్నీరు రావడం లేదట. గట్టిగా ఏడుద్దామంటే గొంతు పెగలదట. ఈ కేసు లండన్ కోర్టు విచారించి, ఆమెకు రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని నిర్ణయించి, ఆ కారు వోనరుకు తెలియ జేసిందట.

అపూర్వమైన సువాసన...
పుష్కలమైన నురుగు...



మీకే తెలుస్తుంది, యిది
అత్యుత్తమ* నాణ్యమైనదని.



50 పైసల తగ్గింపు

సూపర్ పవర్
చెక్*
డిటర్జెంట్ బిళ్ళ

మామూలు ధర	రూ. ~~2.38~~*
చెక్ ప్రత్యేక ధర	రూ. 1.88*

ఈ తగ్గింపు ప్రతి కొనుగోలుకు 6 సబ్బుల వరకు మాత్రమే పరిమితం.

అపూర్వమైన తాజా నిమ్మ సువాసన. దీనిని స్నానానికి ఉపయోగించుదామా అనే కోరిక మీకు కలుగ చేస్తుంది

చెక్ యొక్క పుష్కలమైన నురుగు మీ బట్టలను ఎంతో తెల్లగాను, మరియు ఎంతో ప్రకాశ వంతముగాను చేస్తుంది.


PREMIUM QUALITY ఇది గ్యారంటీ యివ్వబడిన అత్యుత్తమ నాణ్యతకు చిహ్నం. డిటర్జెంట్ బిళ్ళ కొనే ప్రతిసారి మీరు యీ చిహ్నంకోసం చూడండి.

*పూర్తిగా తృప్తి కలుగనిచో సబ్బును తిరిగియిచ్చి సొమ్మును వాపసు పొందండి.

చెక్ తో ఉతకండి, తేడా చెక్ చేయండి

* స్థానిక పన్నులు అదనం.

ఇలాగ ఎందరో



బ్రీఫ్ మాన్

కథ వ్రాయాలనే కోరిక నాలో ఎప్పుడు, ఎలా మొదలాయిందోగాని, రోజు రోజుకీ పెరిగి అది 'వటుడింతై - ఇంతింతై' అన్నట్టుగా తయారయింది.

మంచి రోజు చూసి మరీ కూర్చున్నాను కథ వ్రాద్దామని. ఎంత ప్రయత్నించినా, కలం ముందుకు సాగనంటోంది. అతిగా ఆలోచించానేమో నెప్పిగా తలనెప్పి ప్రారంభమయింది దానితో కథ వ్రాసే ప్రయత్నాన్ని మరోసారికి వాయిదా వెయ్యక తప్పలేదు. తలంతా దిమ్ముగా వుంది. చల్లగాలికి కాస్సేపు అలా పార్కులో కూర్చుందామనిపించి స్కూటర్ బయటకు తీసాను.

వచ్చే పోయే జనంతో కళకళ్లాడుతూ ఎంతో సందడిగా వుంది పార్కు. ప్రభుత్వం సాధించిన ప్రగతిమీద మంత్రిగారి ఉపన్యాసంలా చాలా అందంగా, ఆహ్లాదకరంగా వుంది సాయంకాలం నీరెండ. జన సంచారం తక్కువగా వున్న చోట కూర్చుని ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ పరిసరాల్ని మరచిపోయాను.

"బాబూ !"

నా ఏకాంతానికి అంతరాయం కలిగించిన ఆ పిలుపు చిరాకు కలిగించింది. "చిల్లరలేదు పో" అన్నాను.

"ధర్మం కోసం రాలేదు బాబూ !"

"మరి ధర్మం చెయ్యడానికి వచ్చేవా ?" అంటూ ఆ మనిషి వైపు చూసా. "పి... చ్చి... వా... డు..." అసంకల్పితంగా వచ్చేసింది ఆ మాట.

పిచ్చివాడు నవ్వేడు—

ఒళ్లు జలదరించింది ఆ నవ్వుకి. ఇదే పార్కులో చాలాసార్లు చూసేను వాడిని. కాని యిలా దగ్గరగా ఎప్పుడూ చూడలేదు. తైల సంస్కారం లేక, రాగి వర్ణంగా మారిన చింపిరితల; గుబురుగా పెరిగిన గడ్డం, చిరిగి శిధిలావస్థలో వున్న పంచె, చొక్కా; చేతిలో పాతగుడ్డల మూట— ఇదీ వాడి అవతారం. ఓ సారి చుట్టూ చూసాను దగ్గర్లో ఎవరూ లేరు. ఎందుకో భయం అనిపించింది.

నా ఆలోచన వాడికి తెలిసినట్టుంది. "భయం లేదు బాబూ!... నేను ఏమీ చెయ్యను" అన్నాడు నాకు కాస్త దూరంగా కూర్చుంటూ.

వాలకం పిచ్చివాడిలా వున్నా, మాట తీరు బాగానే వుంది. ఏమయినా— తొందరగా వదిలించుకోవడం మంచిదనిపించింది. "ఏం కావాలి నీకు?" ఈసారి నా మాటలు సౌమ్యంగా వున్నాయి

నా ప్రశ్నకు జవాబివ్వలేదు "మీ కాలం వృధా చేస్తున్నట్టున్నాను" అన్నాడు. పిచ్చివాడిలో సంస్కారం నన్ను చకితుణ్ణి చేసింది. అసలు పిచ్చిలేదేమో అన్న అనుమానం కూడా కలగకపోలేదు. కాని ఆకార విశేషాలు అవునని నిరూపిస్తున్నాయి.

"వస్తాను బాబూ!" అని లేస్తున్న పిచ్చివాణ్ని కూర్చోమని "మీ గురించే ఆలోచిస్తున్నాను" అన్నాను. అనుకోకుండానే నా సంబోధనలో వచ్చిన మార్పుని గమనించక పోలేదు నేను.

"నా గురించి అంతగా ఆలోచించాల్సినదేమీ లేదు బాబూ"

"అభ్యంతరం లేకపోతే మీ గురించితెలుసుకోవాలనివుంది."

కాదనలేక పోయాడు పిచ్చివాడు. "అలాగే బాబూ... కానీ నా గురించి చెప్పే ముందు మీకు ఓ కథ చెపుతాను" అంటూ నా వైపు


"అంతే,
విజయస్ప్రేతో శీను
ఏడు నెలలు
Vijayspray The answer to a mother's prayer
Vijayspray
Superior Milk Food For Babies
విజయ్‌స్ప్రే. మాంసకృత్తులు, విటమిన్లు మరియు ఖనిజ పదార్థాలతో సమ్మిళితమైన శిశు ఆహారం. తేలికగా జీర్ణంకాగలదు, సులభంగా నీటిలో కరుగగలదు. ఆరోగ్యసూత్రాలకు అనుగుణంగా తయారుచేయబడింది. విజయ్‌స్ప్రేను చాలా సులభంగా కలుపుకోవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారుచేయబడిన విజయ్‌స్ప్రే భారతదేశపు పసిపాపలకు చాలా అనువైన శిశు ఆహారం. విజయ్‌స్ప్రే తల్లి పాలవలె తియ్యగా ఉండేట్లు తయారు చేయబడింది.
అవును, మీ పాప ఆరోగ్యానికి డాక్టర్లు సిఫారసు చేసే శిశు ఆహారం... విజయ్‌స్ప్రే!
విజయస్ప్రే
స్నతల్లి అనురాగానికి ప్రతిరూపం
ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఒక శ్రేష్ఠమైన ఉత్పన్నం (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
అమ్మకందార్లు:
స్పెన్సర్ & కం. లిడ్.
FDS APDDC 3071A TEL

చూసాడు. చెప్పమన్నట్టుగా తలవూపేను.

కొద్ది క్షణాలు మౌనంగా వుండిపోయాడు. గత స్మృతుల భావ సంఘర్షణ అతని మొహంలో (స్ఫ ఫుం)ంగా కనిపిస్తోంది. పిచ్చి వాడి పెదవులు కదలేయి...

*　　*　　*

ఆపరేషన్ గది ముందు అసహనంగా పచార్లు చేస్తున్నాడు కాంతారావు. మధ్య మధ్యలో మూసివున్న తలుపుల వైపు, ఆ పైన వెలుగుతున్న ఎర్రటి లైటు వైపు భయం భయంగా చూస్తున్నాడు.

తలుపులు తెరుచుకున్నాయి. "మగపిల్లవాడు" అన్నాడు డాక్టర్— గదిలోంచి బయటకు వస్తూ.

కాంతారావు మనసంతా సంతోషంతో నిండిపోయింది. ఆ కళ్లల్లో వెలుగు, ఓ విధమైన గర్వం తొంగి చూసింది.

అవును మరి... తను కూడా ఓ బిడ్డ తండ్రి అయ్యాడు అదీ—పెళ్ళయిన పదిహేను యేళ్ళకి, యింక పిల్లలు పుట్టరేమోనని నిరాశ పడుతున్న సమయంలో.

"కాని తల్లి ప్రాణం కాపాడలేకపోయాం... వెరీ సారీ" అని ధైర్యం కోసం అన్నట్టుగా కాంతారావు భుజం మీద చెయ్యివేశాడుడాక్టరు.

సంతోషాన్ని, దుఃఖాన్ని ఒకేసారి అనుభవిస్తున్న చిత్రమైన స్థితిలో నిర్లిప్తంగా వుండిపోయాడు కాంతారావు. ఆపరేషన్ గదిలోంచి స్ట్రెచర్ మీద తీసుకువస్తున్న భార్య శవం— నీటిపొరలలో నిండిన అతని కళ్ళకి మసక మసగ్గా కనిపించింది.

ఇలాగ ఎందరో

పిల్లలు, పున్నామ నరకం నుంచి తప్పించే మాట ఎలా వున్నా— పిల్లలు పుట్టక పోతే మా త్రం, ఆ నరకం ఏదో యిక్కడే అనుభవించేస్తారు పెద్దలు.

పిల్లల కోసం కాంతారావు దంపతులు చెయ్యని పూజ, మొక్కని దేవత, తినని మందు లేదు. వేటి ఫలితమో గాని— నలభయ్యో పడి దాటే సమయంలో అటు పుత్రోదయం, ఇటు కళత్ర వియోగం రెండూ జరిగాయి.

భార్య మరణంతో మానసికంగా దెబ్బతిన్న కాంతారావు కోలుకోవడానికి ఏడాది పట్టింది. ఉద్యోగ ధర్మంగా స్కూలుకి వెళ్ళి వస్తున్నాడేగాని, తోటి ఉపాధ్యాయులతోటి వెనకటి మాదిరిగా కలిసి తిరగలేక పోయేడు కొడుకు పరిస్థితికి విచారిస్తూ, మనవడ్ని సాకుతూ కాలం నెట్టుకొస్తోంది కాంతారావు తల్లి.

విధి మరోసారి చిన్నచూపు చూసింది ఒక దెబ్బనుంచి కోలుకుంటున్న సమయంలో మరో దెబ్బ తగిలింది. కాంతారావుకి వున్న ఒక్క ఆడదిక్కూ తల్లి కూడా కాలంతీరి తన దారి తను చూసుకుంది.

ఇంక మిగిలింది— తనకి ఏడాది కొడుకూ, వాడికి తనూ. తన ప్రేమలో పాలు పంచుకునేవాళ్ళు ఇంక ఎవ్వరూ లేకపోవడంతో కొడుకుమీద మమతాను రాగాలు పెరిగాయి. కొడుకు సంరక్షణా భారమంతా తనే చూసుకుంటూ ఓ రకంగా తృప్తి పడుతున్నాడు కాంతారావు.

అతని అవస్థ చూసి, రెండో పెళ్లి చేసుకోమని చెపుతూ వచ్చేరు స్నేహితులంతా. నవ్వేసి వూరుకునేవాడు.

"నువ్వలా దాటేస్తే కాదు... ఈ రోజు ఏదో ఒకటి చెప్పాలి" చనువుగా అడిగేడు రమణమూర్తి. తోటి టీచర్లలో అతనితోటి ఎక్కువ స్నేహంగా వుంటాడు కాంతారావు.

"ఏం చెప్పమంటావ్?"

"అదే— నీ పెళ్లి సంగతి"

"ఈ వయసులో రెండో పెళ్ళా?"

"నీకు ఏమంత వయసు ముదిరి పోయిందని... నలభయ్యేగా"

"వద్దు మూర్తీ! నాకు మళ్లీ పెళ్లి చేసుకోవాలని లేదు."

"భార్య అవసరం నీకు లేకపోవచ్చు... కాని పిల్లాడికి తల్లి కావాలిగా." నచ్చచెప్పే ప్రయత్నం చేసేడు రమణమూర్తి.

"తల్లేగాని కన్నతల్లి తిరిగి రాదు. దయచేసి, యికముందు ఈ ప్రస్తావన తేవద్దు." అనేసి లేచిపోయాడు కాంతారావు— చెమ్మగిల్లిన కళ్ళు వత్తుకుంటూ.


ఆ రాత్రి పడుకున్నాడేగాని కాంతారావుకి నిద్రపట్టలేదు. మూర్తి మాటలు గుర్తుకువస్తున్నాయి.


"—అవును... ఇప్పుడు తన వయసు నలభయ్యేళ్ళు. సరిగ్గా యిరవయి మూడోయేట పెళ్ళయింది. ఇంచుమించు పదిహేను సంవత్సరాల వైవాహిక జీవితం గడిపేడు తను. మంచి చెడ్డలు రెండూ చవి చూసేడు... యింక యిప్పుడే కోరికా లేదు తనకి. నిస్సారమైన తన జీవితంలోకి యింకో వ్యక్తిని తీసుకువచ్చి ఆమెను అన్యాయం చెయ్యకూడదు. తన ధ్యేయం ఒక్కటే... బాబుని పెంచి పెద్ద చెయ్యాలి—". ఆ అభిప్రాయాన్ని మరి మార్చుకోలేదు.

కాలచక్రభ్రమణంలో మరో మూడు సంవత్సరాలు గడిచిపోయాయి. నాలుగేళ్ల తన కొడుకుని దగ్గర్లోవున్న కాన్వెంటులో చేర్పించాడు కాంతారావు. రోజులు సాఫీగానే గడుస్తున్నాయి.

ఓ రోజు రాత్రి—

కాంతారావుకి కంటిమీద కునుకులేదు. కడుపులో నెప్పి అంటూ బాధపడుతున్నాడు కొడుకు. నెప్పి ఎక్కడో సరిగ్గా చెప్పలేక పోతున్నాడు. అక్కడికీ తనకు తెలుసున్న 'కడుపునెప్పి మటుమాయం' సినిమా ప్రకటన





అనారోగ్యము అభాగ్యము

మీకు విశాలమైన ఛాతి, దృఢమైన శరీరం, మంచి తూనిక గలదా? లేకుంటే వెంటనే 'జీవన్‌టోన్' ఉపయోగించుట మంచిది. మీరు ఒక పౌండు జీవన్‌టోన్ కొన్నారంటే మీ శరీరం దృఢమై, తూనిక అధిక మగునని మేము గ్యారంటీ ఇవ్వగలము.

ఆరోగ్యమే భాగ్యము

నిజమే ఆరోగ్యమే భాగ్యము. ఆరోగ్యం బాగా వున్నట్లయితే డబ్బును సంపాదించటం అసాధ్యమేమీ కాదు! లేకుంటే... జీవన్‌టోన్ సాధారణమైన వ్యక్తులకు వచ్చే వ్యాధులను భస్మీ భూతము చేయగలదు. మీరు మీ వయసుకన్న అధిక వయసుగలవారిలా గోచరిస్తున్నారా? అలాగైతే వెంటనే ఉపయోగించడం ప్రారంభించండి 'జీవన్‌టోన్'. మీకు అమితంత ఆరోగ్యం, దృఢకాయం, తూనిక సమకూరిన వెంటనే జీవన్‌టోన్ ఉపయోగించుట ఆపుచేయవచ్చు.

బాగా దేహానికి బలం సమకూర్చడానికి, తూనిక అధికరించడానికి జీవన్‌టోన్‌లో కొన్ని విశిష్టమైన మూలికలు చేర్చబడి యున్నవి. కాని ఇందులో జంతువుల క్రొవ్వు చేర్చబడి యుండలేదు. స్వచ్ఛత జీవన్‌టోన పెద్ద పిల్లలు అన్నివేళ్ళ సత్ఫలంగా లభించగలవు. (వ్యాయామం అవసరం లేదు. ఒకవేళ ఇంతకుముందు అలవాటు వున్నట్లయితే కొనసాగించవచ్చు.) వెల : 454 గ్రాములు (1 పౌండు రు. 20/-) ★ హెర్‌బాయిల్ మరియు షాంపూ పౌడర్ : వయసుకు వచ్చినవారికి మాత్రమే వెల : రు. 24-00 (ఉభయములకు) ★ స్కిన్ టానిక్ : మొటిమలను తొలగించి మీ ముఖమును సుందరముగా తేజోవంతముగా యుంచును. వెల : రు. 20-00. క్రిందిచోట్ల యందు లభించగలవు :

వరంగల్ : ఆయుర్వేద రసాయనశాల, జె. పి. ఎన్. రోడ్డు, ఆయుర్వేద మెడిసిన్ ఆయుర్వేద ఇన్‌గ్రిడియన్స్, ఎమ్. జి. రోడ్డు. మచిలీపట్నం : ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజెన్సీస్, తెనాలి : గుడివాడ హనుమంతరావు & సన్స్. హైదరాబాద్ : సంపత్ & కం., పంజాగుట్ట, జైరాం మెడికల్స్, కోటి, బ్యాంక్ రోడ్డు, వసంత్ మెడికల్ స్టోర్స్, 4-4-293, బ్యాంక్‌రోడ్డు, మహేశ్ మెడికల్ హాల్, క్లాక్ టవర్ ఎదుట, పద్మ మెడికల్ హాల్, గుల్జార్‌హౌస్. ఇచ్ఛాపురం : జనతా మెడికల్ స్టోర్స్. పర్లాకిమిడి : సి. ధర్మనారాయణమూర్తి & సన్స్. కొత్తబుగ్గ : జంగుదు నారాయణమూర్తి. టెక్కలి : టి. ఎన్. ఎస్. మూర్తి. పార్వతీపురం : పద్మినీ మెడికల్ స్టోర్స్. పాలకొండ : సూర్య డ్రగ్ హౌస్, శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ అండ్ సన్స్, పాలపట్టు స్ట్రీట్. విజయనగరం : భట్నుల లింగప్రసాదరావ్ మెయిన్‌రోడ్డు. విశాఖపట్నం : నీలం & కం., ఎమ్. ఎస్. కాలేజి రోడ్డు, డా. జె.ఎ. శాస్త్రి, సూర్యబాగ్ జంక్షన్. రాజమండ్రి : ఈశ్వరదాస్ & కం., జైహింద్ బిల్డింగ్. గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, కొత్త టవర్ సమీపం. శ్రీ సత్యనారాయణ ఏజెన్సీస్. కాకినాడ : లక్ష్మీనారాయణ కంపెనీ. విజయవాడ : శ్రీ ధనలక్ష్మి మెడికల్ స్టోర్స్, సూర్యా మెడికల్ స్టోర్స్, పొట్టి రోడ్డు. అనకాపల్లి : కామమంచి అప్పలరాజు. మదనపల్లె : హయగ్రీవ షాప్, 10/75 నెహ్రూ స్ట్రీట్. నెల్లూరు : కె. ఎస్. రావ్ & సన్స్, ట్రంక్‌రోడ్డు. సూర్యాపేట : కమర్షియల్ సూర్య నివాస్ — 2 టవున్ పోలీస్‌స్టేషన్ ఎదుట. సికింద్రాబాద్ : జ్యోతి మెడికల్ హాల్ 28. ఎమ్. జి. రోడ్డు, డి. కె. పరేక్ & కంపెనీ, సుభాష్‌రోడ్డు. బాపూజీ పసీదు, ఆరదాస్టోర్స్, 3106 రాష్ట్రపతిరోడ్డు. కావలి : డా. మల్లేశ్వరరావ్, ఆర్.ఎమ్.పి. మెస్సర్స్ మహిమా ఆయుర్వేద ఆలయం. దేవళ్ళ : దాసువిద్యా మెడికల్ అండ్ జనరల్ ఏజెన్సీస్, రైల్‌పేట. తాడేపల్లిగూడెం : కళ్యాణరామ ఆయుర్వేద వైద్యశాల, మామిడివారి స్ట్రీట్, పోవర్ బ్రిడ్జి సమీపం. కందుకూరు : సుబ్బిశెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్స్. తిరుపతి : తిరుగొండ మెడికల్స్, 247-బి, పలోజీవిరోడ్డు. అనంతపురం : డి. సోమనాథశాస్త్రి, మునిసిపల్ కాలని. రామచంద్రపురం : భూపా మెడికల్‌స్టోర్స్, మునిసిపల్ మార్కెట్టు, మెయిన్ రోడ్డు. అనంతపురం : కో-ఆపరేటివ్ సెంట్రల్ హాస్పిటల్ లిమి., రైల్వేస్టేషన్ సమీపం. పులివెందుల : శ్యామల మెడికల్ స్టోర్స్, మెయిన్‌బజార్. హిందూపురం : కె. ఆర్. భాస్కరయ్య & సన్స్, మెయిన్ బజార్. బాలాజీ మెడికల్ సెంటర్, మెయిన్‌బజార్. ఆదోని : కమలాపూర్ గోవిందశెట్టి, ఆర్. ఎమ్. పి. కమలాపూర్ నాగయ్యశెట్టి & సన్స్, కొత్తగూడెం : నరేంద్రుల అంకరయ్య & సన్స్. ధర్మవరం : శ్రీ వెంకటేశ్వర మెడికల్‌స్టోర్స్, మెయిన్‌బజార్. గుంతకల్లు : గోపాల్ మెడికల్‌స్టోర్స్. జంగారెడ్డిగూడెం : బోడ వెంకటరావ్. రాయదుర్గం : శ్రీ లక్ష్మీవెంకటేశ్ మెడికల్‌స్టోర్స్. రాజమండ్రి : కృష్ణ మెడికల్స్, మెయిన్‌రోడ్డు. గోరంట్ల : వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, హిందూపురం పోస్ట్. కర్నూలు : శ్రీ బాలకృష్ణ మెడికల్ హాల్, 52/19 గాంధీయన్‌రోడ్డు. గుత్తి : డి. ఆర్. రాజాశెట్టి & సన్స్, మెయిన్ బజార్. పామిడి : ఎన్. పి. చిన్నప్పశెట్టి. కడప : శ్రీ సాంబరావ్ ఆయుర్వేదిక్ మెడికల్స్, 13/348 మునిరావ్‌స్ట్రీట్. గిద్దలూరు : ఎన్. సాంబయ్యశాస్త్రి అండ్ సన్స్. అన్ని మెడికల్‌స్టోర్స్ అండ్ టానిక్ సెల్లర్స్.

అధికృత విక్రయిందార్లు : మెస్సర్స్ : బాలాజి కెమికల్ వర్క్స్, ఎ. పి. జి. శ. 5 వ రోడ్డు, గాంధీనగర్, హైదరాబాదు—37. ఫోన్ : 269490.

పై పేర్కొనబడిన ఆయాచోట్ల మీ వూరియందు లభించనట్లయితే దయచేసి రు. 5—00 మాకు పంపిన మీకు వి. పి. పి. ద్వారా పంపగలము.

మెసర్స్ : జీవన్‌టోన్ ప్రొడక్ట్స్, పోస్టుబాక్స్ నెం. 880, 17/1, కెంబ్రిడ్జి రోడ్డు, అలుసూరు, బెంగుళూరు - 560 008.

మందులు ఏవో కొన్ని ఇంటో వున్నవి వాడి చూసేడు. కాని కొడుకు బాధ తగ్గలేదు.

మర్నాడు స్కూలుకి శెలవుపెట్టి గవర్న మెంటు పెద్దాసుపత్రికి తీసుకు వెళ్లేడు కాంతారావు.

అప్పటికి — చిల్డ్రన్స్ వార్డులో పెద్ద డాక్టరుగారు యింకా రాలేదు. తీరా ఆయన వచ్చి కూర్చునే సమయానికి ఎవరో మంత్రి గారు ట్రీట్‌మెంట్ కోసం వచ్చారంటూ కబురందింది డాక్టరుగారికి. వెంటనే చూడ్డానికి వెళ్లేరు.

"ఏ మంత్రిగారు ?...? అసలు ఆయనకి ఏవయింది ?" వైద్యానికి వచ్చిన రోగుల ఆదుర్దా. మరి ఆయన మంత్రిగారు.

ఇదంతా చూసి డాక్టరుగారి దగ్గరుండే ప్యూన్‌కి హుషారొచ్చింది. "మంత్రిగారు కారు దిగబోతూండగా, కాలికి ఖద్దరు పంచె అడ్డంపడి, తూలి పడలేదుగాని కాలు బెణి కిందిట." అదీ సంగతి అంటూ అసలు విషయం చెప్పేడు.

"మరి అక్కడ పిల్లల డాక్టరుగారు ఏం చేస్తారు?" జనంలోంచి ఎవరో అన్నారు.

"ఆయన ఏదో చేద్దామని కాదు... మంత్రిగారి ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తపరచడానికి వెళ్లేరు." మరో గడుసు వాడి సమాధానం.

ఆ మాటకి అంతా నవ్వేరు. "వుష్... నవ్వకండి. డాక్టరుగారు వస్తున్నారు." ప్యూన్ కోప్పడ్డాడు.

ఇలాగ ఎందరో

అప్పుడు మొదలైంది వైద్యం మామూలు జనానికి. మధ్యలో కాంతారావు కూడా కొడుకుని చూపించేడు. రోగ లక్షణాలు నిదానంగా వినే తీరికలేదు డాక్టరుగారికి. ఆయన మెడలో వున్న స్టెతస్కోపు— సినిమాల్లో శివుడు మెడలో రబ్బరు పాములా కదలిక లేకుండా అలాగే వుంది.


చెప్పడం పూర్తయేలోపునే "యూరిన్, మోషన్, బ్లడ్ టెస్ట్ చేయించండి" అంటూ ఓ కాగితం మీద అర్థంకాని అక్షరాలు యేవో వ్రాసియిచ్చేరు.

అవన్నీ చేయించి, రిజల్ట్ కాగితం తెచ్చే టప్పటికి, డాక్టరుగారి డ్యూటీ అయిపోయి వెళ్లిపోయారు. "ఇంక మళ్లీ రేపే చూస్తారు." టేబుల్ వద్దు తున్న ప్యూన్ ద్వారా తెలిసింది ఆ విషయం.

మధ్యాహ్నం అయింది. కొడుకు నెప్పితో అలాగే బాధపడుతున్నాడు. కాంతారావుకి కాలూ చెయ్యీ ఆడటం లేదు. ఏమీ పాలు పోక, తన మిత్రుడు రమణమూర్తిని సంప్రదించేడు.

"గవర్నమెంటు హాస్పటల్ లాభంలేదు. సాయంకాలం ఆ పెద్దడాక్టరు గారి నర్సింగ్ హోమ్‌కి తీసుకెళ్లు." సలహా యిచ్చేడు రమణమూర్తి.

ఆలస్యం చెయ్యలేదు కాంతారావు. కన్సల్టేషన్ ఫీజు పాతిక రూపాయలు కట్టి డాక్టరు గార్ని కలిసేడు.



డాక్టరుగారి చేతులు చకచకా పిల్లవాడిని పరీక్షించేయి. వెంటనే ఎక్సరే ఫోటో తీసారు. ఆ బిల్లు వేరే చెల్లించేడు కాంతారావు. ఫోటో చూసి ఆపరేషన్ చెయ్యాలని చెప్పేరు. ఆ ప్రయత్నం కూడా నిమిషాల మీద జరిగింది. కాని కాంతారావుకొడుకు దురదృష్టవంతుడు. ఆపరేషన్ చెయ్యక ముందే చచ్చిపోయేడు.

"టూలేట్ ... ఇప్పటిదాకా డాక్టరుకి చూపించ కుండా ఏం చేస్తున్నారు. ఇది ఇరవయి నాలుగు గంటలలోగా ఆపరేషన్ చెయ్యాల్సిన కేసు" అంటూ కోప్పడి, ఆ తర్వాత జాలిపడ్డాడు డాక్టరుగారు.

ప్రొద్దున్న మీరు చూసేరని చెప్పాలనిపించలేదు కాంతారావుకి. కొడుకు శవాన్ని భుజం మీదవేసుకుని మౌనంగా బయటకొచ్చేడు.

ఇప్పుడు కాంతారావుకి భవబంధాలు ఏమీ లేవు. చేస్తున్న వుద్యోగం మానేశాడు. తన కొడుకు చావుకి పరోక్షంగా కారణమైన ఆ డాక్టరు కొడుకు చావుకి కారణమయి కసి తీర్చుకోవాలనుకున్నాడు. కాని కొడుకును పోగొట్టుకున్న బాధ తెలుసున్న తండ్రిగా ఆ పని చెయ్యలేక పోయేడు.

ఎంతో అపురూపంగా, ఆశలన్నీ వాడిమీదే పెట్టుకుని బ్రతుకుతున్న కాంతారావు — కొడుకు మరణాన్ని తట్టుకోలేక పోయేడు. కళ్ళల్లో నీళ్ళు యింకి పోయేలా ఏడ్చాడు. చివరికి మతి చెడి పిచ్చివాడయ్యాడు.

* *

పిచ్చివాడు ఏడుస్తున్నాడు. విస్తేజమైన అతని కళ్లల్లో నీళ్ళు. "ఇప్పుడు చెప్ప మంటావా బాబూ నా కథ" ఏడుస్తూనే అన్నాడు.

"వద్దు కాంతారావుగారూ! కాని ఒక్క మాట... ఆ డాక్టరుగారి పేరు తెలుసుకోవచ్చా?" అడిగేను— నాకు కూడా కళ్లల్లో నీళ్ళు నిండుతూండగా.

అతను చెప్పిన పేరు విని ఆశ్చర్య పోయాను. నేను తేరుకునేలోగా కాంతారావు వెళ్లిపోయాడు.

బరువెక్కిన గుండెలతో లేచి స్కూటర్ స్టార్ట్ చేసాను. పిచ్చివాడు— కాదు— కాంతారావు చెప్పిన డాక్టరు పేరు నా చెవిలో ప్రతిధ్వనిస్తోంది.

అంతర్జాతీయ బాలల సంవత్సరంలోచేసిన విశిష్ట సేవలకుగాను ప్రభుత్వ ప్రశంసా పత్రం పొందిన మా నాన్నగారిపేరు అది.

వంటలు

మనోరంజితాలు

కావల్సిన సామాన్లు: మినపప్పు పావుకిలో, కొబ్బరికాయ ఒకటి, యాలకులు 50 పైసలవి, బెల్లం 300 గ్రా.

తయారుచేయు విధానము : మినపప్పును 5 గంటల పాటు నీళ్లలో నానబెట్టి, పొట్టు తీసి నీరు బాగా ఓడ్చేయాలి. కొబ్బరికాయ కొట్టి తురుముకోవాలి. బెల్లం తరిగి ఉంచుకోవాలి. మినపప్పు, కొబ్బరి రోట్లోవేసి నీళ్ళు పోయకుండా గట్టిగా రుబ్బాలి. రుబ్బిన పిండిలో బెల్లం, యాలకులు వేసి మళ్ళీ రుబ్బి గిన్నెలోకి తీసుకోవాలి. బాణలిలో నూనె లేదా వనస్పతి వేసి కాగేక రుబ్బిన పిండిని చిన్న చిన్న 'బాల్స్'లా చేసి నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. ఈ మనోరంజితాలు నోట్లో వేసుకుంటే కరిగి పోయేలా ఉంటాయి.

\- పల్లి శ్రీ నాగరాజ్

బఠాని కూర

కావల్సిన వస్తువులు : పావుకేజి పచ్చి బఠానీలు, తగినంత కొబ్బరిముక్క, 2 చెంచాలు కారము (టీ చెంచా), 2 పెద్ద ఉల్లిపాయలు, చిటికెడు పసుపు, పెద్దసూపును లేక 30 గ్రా. మంచినూనె, 2 పండు టమాటాలు, యాలుకలు 2, లవంగాయలు 4, మిరియాలు 10.

చేయు విధానము : సాయంత్రము అరకేజి బఠాని కూర చేయాలని అనుకుంటే ఉదయము 8 గం. ప్రాంతంలోపచ్చిబఠానీలు నానవేసి, సాయంత్రము అవి నానిన తరువాత శుభ్రముగా కడిగి, ఒక గ్లాసుడు నీరు కొంచెము ఉప్పు వేసి నీరు ఇంకిపోయేవరకు, ఉడికించి ప్రక్కకు పెట్టుకొని, 2 పెద్ద ఉల్లిపాయలు తరిగి తాలింపులో చంచానూనె వేసి వుడుకుతున్న సమయములో, రెండు టమాటాలు సన్నగా తరిగి వేగే ఉల్లి ముక్కలలో వేసి సన్న మంటపై వుంచాలి. తగినంత కారము, పసుపు వేసి వేగుతున్న సమయములో తగినంత కొబ్బరి అనగా

25 పచ్చి మిరపకాయలు, 2 స్పూన్ల కొబ్బరి, 2 యాలుకలు, 4 లవంగాయలు, 10 మిరియాలు రోటిలో వేసి మెత్తగా రుబ్బి దానినీ టమోటో వుల్లి ముక్కలలో వేసి, ఇష్టముంటే కొంచెము అల్లము, 4 వెల్లుల్లి గర్భాలు కూడ దంచి వేసుకోవచ్చు. కొంచెము సేపు వుంచినతరువాత, వుడికించిన బఠానీ వేయించే దానిలో కలిపి 5 ని.లు సన్నని మంటపై వుంచి దించవలెను. చపాతీతోగానీ, ఇడ్లీతోగానీ, అన్నముతోగానీ, బియ్యపు అట్లుతోగానీ (దోసె) తింటే చాల రుచిగా వుంటుంది.

—బి. ఎస్. సులోచనారాణి

హైదరాబాద్ నోట్‌బుక్

శ్రీ త్రిపురనేని సుబ్బారావు :

"ఏదో పని ఉంది. అధికారంలోకి వచ్చాడు. పని కంటే ఏం తెల్సు వీడికి. పనికి తోడు చేతులూ పలిపి ఉంటాడు." అని చాలా మంది పండితమ్మన్యులు అధికారంలో ఉన్నవారిని గురించి, వారితో పరిచయం లేనప్పుడు అనుకోడం, వారితో పరిచయం కలిగిన తర్వాత వారి గొప్పదనం క్రమంగా తెలిసి నాల్క కొరుక్కోడం, చేతులు పిసుక్కోడం నాకు తెల్సు. అప్పుడలా అన్నారే, ఇప్పుడీ దోరణి ఏమిటి, అని అడిగితే "అయ్యా! భర్తృహరి చెప్ప లేదా నగ పేరికలో మద మెక్కిన ఏనుగులాగ తిరిగాను, పెద్దల వల్ల విషయాలు తెలిసి తర్వాత జ్వరం దిగిపోయినట్టు మదం దిగిపోయింది" అని అనడమూ నాకు తెల్సు. సరిగా అలాటి అనుభవమే పునరావృతమయింది మిత్రులు శ్రీ త్రిపురనేని సుబ్బారావు విషయంలోను, దానికి కారణం ఆయన సౌమ్యత, నివురు గప్పిన నిప్పులాంటి నిరాడంబరత. త్రిపురనేని వంశం శాపాదపి శరాదపి అన్నట్టు ఒక వైపు అవక్ర పరాక్రమం, మరొక వైపు అనూచానం సంస్కృతి పెన వేసుకున్న వంశం. కూటస్థుడైన శంభు నేడు మొదలు కవి రాజు శ్రీ రామస్వామి చౌదరి, మిత్రులు గోపీచంద్ వంటి వీరులు, ధర్మ వీరులు జనించిన వంశం. శ్రీ సుబ్బారావు శిక్షణ భావ విప్లవాలకు ఆలవాల మయిన వాతావరణంలో సాహచర్యం. శ్రీ గోపీచంద్ వంటి తత్వవేత్తలతో మరి, శ్రీ సుబ్బారావు నిరాడంబరులు, తత్వజిజ్ఞాసువులు సత్య విశ్వాసులు కావడంలోను వారి రచనలలో ఈ గుణాలన్నీ ప్రతిఫలించడంలోను ఆశ్చర్యమేముంది? శ్రీ సుబ్బారావు పుంఖాను పుంఖంగా ఆంధ్ర ఆంగ్లాలలో వివిధ విషయాలపై వ్యాసాలు రచించారు. ఇవన్నీ ఏదో రచన కోసం వ్రాసినవి కావు. ఒక ఉద్దేశంతో, ఒక ధ్యేయంతో, ప్రామాణిక దృష్టితో, హేతువాద బలంతో సత్య నిరూపణకు వ్రాసినవి. వాటిని గ్రంథాలుగాను సంకలనం చేశారు. తర్వాత. ఆంధ్రాభ్యుదయం వ్యాస మంజరి మున్నగునవి టాలుగా. శ్రీ సుబ్బారావు విశిష్ట జీవిత చరిత్ర రచన. కవి రాజు జీవితం—సాహిత్యం, గోపీచంద్

త్వరలో

రాగజ్వాల

సీరియల్ ప్రారంభం!


మీరెవరి మదినైనా కలవరపెట్టాలనుకున్నప్పుడు
అమాయకత్వం చిందించే బొట్టు పెట్టుకోండి.
శింగార్
కుమ్ కుమ్ బొట్టు
—భారతదేశపు
అత్యంత అందమైన
సౌందర్య తిలకం

హైదరాబాద్ నోట్ బుక్

జీవిత చరిత్ర, హరి పురుషోత్తం జీవిత చరిత్ర, నవ్యాంధ్ర కవి బ్రహ్మ జీవిత చరిత్ర మున్నగు వాటితో ఆయన ఆంధ్ర సాహిత్యానికి గొప్ప సేవ చేశారు. మనకు మహా పురుషుల లేఖలు, ఇతర వివరాలు ప్రచురించుకొనే అలవాటు తక్కువ. దానివల్ల సాహిత్యానికెంతో నష్టంకలుగుతున్నది. ఈ లోకం గుర్తించి శ్రీ సుబ్బారావు శ్రీ రామస్వామి చౌదరిగారి లేఖలను, డైరీలను శ్రమతో సేకరించి "కవి రాజు లేఖలు డైరీలు" అని ప్రచురించారు. ఇక రేడియో ప్రసంగాలు అసంఖ్యాకాలు. శ్రీ సుబ్బారావు కృతిపతి కూడా. శ్రీ రావూరి భరద్వాజ రచించిన విను వీధిలో వింతలు అనే ఖగోళ శాస్త్ర గ్రంథానికి, మహాకవి గద్వాల ఆస్థాన కవి శ్రీ పోకూరి కాశీపత్యావధానులు రచించిన శ్రీశైలమల్లేశ్వర శతకమునకు కృతిపతి అయ్యారు. ఆయన రచనా శిల్ప వైదుష్యాన్ని గుర్తించి నాగార్జున సాహితీ సమాఖ్య (మాచెర్ల) వారు "విమర్శ రత్న" బిరుదంతో గౌరవించారు. ఉద్యోగ నిర్వహణలోను శ్రీ సుబ్బారావు ప్రశంసా పాత్రులు. 1961 లో జరిగిన జనాభా లెక్కల సేకరణలో చూపిన ఉత్సాహాన్ని మెచ్చుకొని భారత రాష్ట్రపతి నుంచి తామ్ర పతకాన్ని, యోగ్యతా పత్రాన్ని పొందారు. మధుర మంజుల మనోజ్ఞ రచన,దాన్ని మించిన మధుర మంజుల మనోజ్ఞ హృదయం గల మిత్రులు శ్రీ సుబ్బారావు మరి 48 సంవత్సరాలైనా ఆయురారోగ్యాలతో విరాజిల్లుతూ నూరేళ్ళ అసిధారావ్రతంగా జీవితాన్ని గడుపుతారనే నా విశ్వాసం. ప్రస్తుతం ఆయన సాంస్కృతిక ఇంఛార్జి అసిస్టెంట్ సెక్రెటరీ.

సరోజినీపుల్లారెడ్డి సూచన:

తెలుగు దేశంలో చరిత్రను సృష్టించిన రాణి రుద్రమదేవి, మొల్ల, వేమారెడ్డి మున్నగువారి తపాలా బిళ్ళలను ప్రచురించాలని రాష్ట్రమంత్రి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి కేంద్ర తపాలాశాఖను జనవరి రెండవ వారంలో నగరంలో జరిగిన తపాలా బిళ్ళల ప్రదర్శనంలో సూచించారు. వివిధ దేశాల 1852 నాటి తపాలా బిళ్ళలను సేకరించి ప్రదర్శించిన శ్రీ వాల్మీకి జె. దేశాయికి అమె బంగారు పతకం బహూకరించారు. తపాలా సర్వీసుల డైరెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ, తపాలా బిళ్ళల సేకరణలో పిల్లలను తలిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

ఉపశ్రుతి:

మీకు మలేరియా జ్వరం తగ్గిందా అంటూ? అని అడిగాను ఒకరిని. లేదండీ. మరెప్పుడో జ్వరాలున్నాయి నాకు అన్నారు ఆయన. ప్రబంధాలలో చెప్పిన విరహ జ్వరం కాదు కదా? ఒక కవి మిత్రుడు చమత్కరించాడు. ఆ! నాది ఒక రకం విరహవేదన విరహం అన్నాడు ఆయన.

— తిరుమల రామచంద్ర

నటరత్నాలు

శ్రీ మిక్కిలినేని కృషిని మిక్కిలిగా ఈ గ్రంథం చూసిన వారంతా ప్రశంసిస్తారు. రచయిత స్వయంగా నటుడు. సినిమా నటుడైనా నాటక రంగాన్ని మరచిపోలేకపోవడమేగాక తెలుగునాటక వారోత్సవ రంగస్థల వైభవానికి ఆధారభూతమైన మహానటుల జీవిత విశేషాలను వెదికి వెదికి విశదంగా రత్నాలుగ వివరించి రత్నాలను తీసినట్లుగా వారి పట్ల గౌరవప్రపత్తులతో ఒక బృహత్పరిశ్రమతో 565 పుటల గ్రంథంగా చేసి ప్రచురించిన రచయిత శ్రీ రాధాకృష్ణమూర్తి ధన్యుడు.

256 మంది మహోన్నత వ్యక్తిత్వంగల నటీనటుల గొప్ప జీవిత విశేషాలు బళ్ళారి రాఘవ, పారుపల్లి, వేమూరి, మాధవపెద్ది, స్థానం, పులిపాటి, అబ్బూరి, ఈలపాటి, బందా వంటి అమూల్య రత్నాలెందరో ఉన్నారు. ఒక్క ఎడిమాదిగా మిక్కిలినేని చేసిన ఈ నాటక రంగ సేవ యువ నటులందరూ ఈ పుస్తకాన్ని ఎక్కువగా ఆదరించి, ఆస్వాదించి, దాని వల్ల అదృశ్య ప్రాయమైన అంశాలను గ్రహించినట్లయితే ఉభయ తారకంగా ఉంటుంది. వెల యాభైరూపాయలైనా ఎక్కువ అనడానికి వీలు లేదు. ముద్రణ గెటప్ కూడా బాగున్నాయి. "అమూల్య నట రత్నాల" మని అనదగిన ఈ గ్రంథం గ్రంథాలయాలన్నింటిలో ఉంచదగినది. అందరికి కూడా ఉపయోగిస్తుంది. సందేహం లేదు. ప్రతులకు రచయిత పేర 26, నాగార్జున నగర్, మద్రాసు—24 కి వ్రాయవచ్చును. [★★★]

అందాల పోటీ

ఆంధ్రప్రదేశ్ ఫిలిం టాలెంట్సు అకాడమీ రాష్ట్ర ప్రధానశాఖ ఆధ్వర్యాన మార్చి 15వ తారీఖున ఆదివారం విజయవాడలో అందాల పోటీ నిర్వహిస్తున్నారు. ఈసారి ఈ అందాలపోటీలలో 200మందికిపైగా పాల్గొనగలరని అంచనా. పోటీలలో పాల్గొనే యువతులకు ప్రయాణ ఖర్చులు ఇవ్వబడతాయి. మిస్ ఆంధ్రప్రదేశ్‌గా వచ్చేవారికి 3000 రూపాయలు నగదు, వివిధ పబ్లిసిటీ సంస్థల మెమెంటోలు, యోగ్యతాపత్రాలు, పోటీలలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ఆహ్వాన వారి తేసాక్షి చీరలు బహూకరింపబడుతాయి. మిస్ ఆంధ్రప్రదేశ్‌గా వచ్చిన వారికి సిల్వర్ క్రవున్ బహుమతి ఇవ్వబడుతుంది. 28 సంవత్సరములలోపు వయసుగల యువతులు మార్చి 5వ తారీఖులోగా ప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఫిలింటాలెంట్సు అకాడమీ, గాంధినగరం, విజయవాడ—3 అన్న చిరునామాకు దరఖాస్తులు పంపవచ్చునని కార్యదర్శి ప్రకటించారు.

మొరాదాబాద్ కల్లోలాలు

నవభారతి ప్రచురణ. రచన: శ్రీ ఏస్. ఎన్. 2 పేజీలు వెల. రూపాయి. ప్రతులకు: నవభారతి ప్రచురణలు, 3-4—852, బర్కత్‌పురా, హైదరాబాదు— 600027.

అవీ...ఇవీ...అన్నీ

స్ఫూర్తి

వ్యాస సంకలనం. సంపాదకులు: శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు, శ్రీ పి. చంద్రశేఖర్ ఆజాద్. ఇందులో శ్రీయుతులు జ్వాలాముఖి, అల్లం రాజయ్య, సోమసుందర్, సి.వి.కె.వి. రమణారెడ్డి, జానకీ చంద్రశేఖర్, డా. అత్తలూరి నర్సింహారావు గార్ల వ్యాసాలున్నాయి. 92 పేజీలు. వెల రు. 5 లు. ప్రతులకు: 'స్నేహసాహితి', శివాలయం వీధి, విజయవాడ—1.


వర్షోపాఖ్యానము

రచన: శ్రీ సింగంపల్లి వెంకటసుబ్బారావు, 20 పేజీలు. వెల రు. 0.50 పైసలు. ప్రతులకు: దివ్య జీవన గ్రంథమాల. అంగలకుదురు—522211 గుంటూరు జిల్లా, తెనాలితాలూకా.

హృదయ దర్పణం

తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఆర్థిక సహాయముతో ప్రచురింపబడిన ఆత్మ పరమాత్మల అపురూప కలయికల రూపచిత్రణ.

రచన: శ్రీవోరుగంటి సుబ్బలక్ష్మి ప్రసాద్. 104 పేజీలు వెల: అయిదు రూపాయలు. ప్రతులకు: నవయుగ బుక్ సెంటర్, విజయవాడ—2.



ఉత్తరాలు

సిరిమల్లె పువ్వు

ఈ వారం 20—2—81 నా అందాల అభిమాన నటుడు శోభన్‌బాబుగారి ముఖచిత్రంతో అందాల ఆంధ్రసచిత్ర వారపత్రికకు ఆనంద సౌరభాల్ని వెదజల్లి, వెన్నెల్లో విరిసిన సిరిమల్లె పువ్వులా ఉంది


ఎల్. పి. చంద్ర [ధర్మవరం]

స్పందన

ఎంతో ఆసక్తిగా చదువుతున్న సీరియలు స్పందనలో ఈ వారం [20—2—81] సంచికలో చంపకం హఠాన్మరణం ఎన్నడెంతగానో కలచివేసింది అనుకోని ఈ పరిణామం చాలా ఎంతోమంది పాఠకులను విషాదంలో ముంచివేస్తుందనుకోవటంలో ఎటువంటి సందేహం లేదు చంపకు నా హృదయ పూర్వక సానుభూతి ఈ ఉత్తరం ద్వారా తెలియ చేస్తున్నాను ప్రతివారం ఎన్నో మంచి విషయాలు ఎంతో పరిశీలనాత్మకంగా హృదయానికి హత్తుకునేలా చెప్పే చంపకు తీరని దుఃఖం కలిగినందుకు నాకెంతో బాధగా ఉన్నది ఏమైనా భగవంతుడు నిర్దయుడనిపిస్తుంది 'చంప' అంటే ఒక ఆత్మీయురాలనే భావం నాకెప్పుడూ కలుగుతూంటుంది

దివ్వాప్రగడ నరసింహారావు [ఒంగోలు]

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna.


నిరంతరం మెప్పను పొందేది
GWALIOR
SUITING